తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
02 సెప్టెంబర్ 2025
పేజీలు : 8
Follow :



# కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు ప్రచారం చేస్తోంది

## మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టుపై అబద్దాలు ప్రచారం చేస్తోందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై సీబీఐ విచారణకు ఆదేశించడం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలిం చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీవీఎస్ రెడ్డి, వల్లపు రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దస్రు నాయక్, మాజీ వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్ గౌడ్, కేసాని లింగారెడ్డి, మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్, బిఆర్ఎస్ యువజన అధ్యక్షులు రమావత్ తులసిరాం, రమావత్ రమేష్ నాయక్, దాచేపల్లి నరేందర్, పెద్దిశెట్టి సత్యనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నేతలు, యువజన విభాగం నాయకులు, విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల అవస్థలు

## వర్షం లో తడుస్తూ క్యూలైన్‌లో బారులు తీరిన రైతులు



**ఆత్మకూర్ ఎస్ సెప్టెంబర్ 01 (జనంసాక్షి)** ఆత్మకూరు ఎస్ మండలంలో యూరియా కొరత తీవ్రంగా గా ఉన్నది.మండల %జూఖుఎం% కేంద్రాలకు సోమవారం రెండు లారీల యూరియా రావడంతో వర్షానికి తడుస్తూ క్యూలైన్ లో నిలబడాల్సిన దుస్తితి. ఆత్మకూర్ ఎస్ లో పిఎసిఎస్ కేంద్రానికి 222 బస్తాలు, ఏపూర్ pacs కేంద్రానికి మరో 222 బస్తాలు రావడంతో వేలాదిమంది రైతులు వర్షం లో బారులు తీరారు. వచ్చిన 444 బస్తాల యూరియా ను కొంత వరకు మాత్రమే పంపిణీ చేయడంతో యూరియా అందనిరైతులు నిరాశ తో వెనుతిరిగారు. మరో రెండు రోజుల లో యూరియా వస్తుందని రైతులకు సకాలంలో యూరియా అందిస్తామని అధికారులు తెలిపారు.

## భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను

# ప్రభుత్వం ఆదుకోవాలి..

### పత్తి, పెసర ,వరి నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

### నాగిలిగొండలో నీటి మునిగిన పంటలను పరిశీలించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు



**చింతకాని , సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** చింతకాని మండల పరిధిలో నాగిలిగొండ గ్రామంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల నీట మునిగిన పంటలను ఆయన పరిశీలించి వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పత్తి పెసర వరి సాగుచేసిన రైతులు పొలాలు వరద ప్రవాహంలో కొట్టుకుపోయాయని వారికి ప్రభుత్వ నష్టపరిహారం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి నన్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని ఒక్కో రైతు ఇప్పటివరకు ఒక్కో ఎకరాకు సుమారు 70000 పెట్టుబడి పెట్టి ఈ భారీ వర్షాలతో పంటల నేత మునిగి ఆగమైపోయారని అలాంటి రైతులందరినీ ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులచే సర్వేలు నిర్వహించి నష్టపరిహారం అంచనాలు వేసి పరిహారం అందించాలని తెలిపారు. చేతికి వచ్చిన పంటలు కళ్ళముందే ఆగమైపోతుంటే లక్షల్లో పెట్టుబడి పెట్టిన రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని వారికి ప్రభుత్వమే సహాయాన్ని అందించాలని కోరారు. సాగు చేసిన పత్తి వేరు కుళ్ళి నీటి చెమ్మతో ఆగమైపోయిందని అట్లాగే చేతికి వచ్చిన పెసర పంట కూడా మొక్కలపైనే మొలకలు మొలుస్తూ ఆగం అయిపోయిందని అన్నారు. వరద ప్రవాహంలో కొట్టుకుపోయి పూర్తిస్థాయిలో నష్టపోయారు అన్నారు ఇలాంటి రైతులు ప్రభుత్వం గుర్తించి వారికి తగిన నష్టపరిహారం సమకూర్చాలన్నారు పెట్టుబడులు పెట్టి లక్షల్లో అప్పులు పాలైన పరిస్థితులు ఇక్కడ కనిపిస్తూ ఉన్నాయన్నారు వీరికి ప్రభుత్వమే దారి చూపాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మధుపల్లి గోపాలరావు మండల కార్యదర్శి రాచబంటి రాము వత్సవాయి జానకి రాములు మదుపల్లి కిరణ్ బాబు గడ్డం కోటేశ్వరరావు కొప్పుల వీరయ్య జమ్ముల దామోదర్ రెడ్డి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# హెచ్సీఏ లీగ్స్ లో అద్భుతంగా రాణించిన భద్రాచలం క్రీడాకారులు

**భద్రాచలం సెప్టెంబర్ 01 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : - హెచ్సీఏ హైదరాబాద్ క్రికెట్ లీగ్స్ లో చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీకి చెందిన ముగ్గురు అండర్-14 క్రికెటర్లు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి తమ జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఏజెన్సీ ప్రాంతానికి చెందిన ఈ యువ క్రీడాకారుల ప్రతిభకు ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ముగ్గురు యువ ప్రతిభావంతులు పట్టణానికి చెందిన ప్రసన్న కుమార్ 75 బంతుల్లో 79 పరుగులు సాధించి జట్టు గెలుపులో అత్యంత కీలక పాత్ర పోషించాడు. అతని బ్యాటింగ్ జట్టు భారీ స్కోర్ సాధించగలిగింది. మరొక క్రీడాకారుడు చంద్ర 8 ఓవర్లు బౌలింగ్ చేసి కేవలం 32 పరుగులు మాత్రమే ఇచ్చి 4 కీలక వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని దెబ్బతీశాడు. అలాగే, ప్రేమ్ సింగ్ అనే మరో ఆటగాడు 6 ఓవర్లు వేసి 18 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసి జట్టు విజయాన్ని **మిగతా 7లో**



# భద్రాచలం వద్ద తగ్గుముఖం పట్టిన గోదావరి నీటిమట్టం

**భద్రాచలం సెప్టెంబర్ 01 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రెండు రోజులుగా భద్రాచలం వద్ద ఉగ్రరూపం దాల్చిన గోదావరి నది క్రమంగా తగ్గుముఖం పడుతోంది. సోమవారం సాయంత్రం 6 గంటల సమయానికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 46. 20 అడుగులకు చేరింది. ఎగువ ప్రాంతాల్లో వర్షాలు తగ్గడం, వరద నీరు దిగువకు ప్రవహించడంతో నదిలో వరద ఉద్ధృతి తగ్గుతోంది. దీంతో అధికారులు, స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మొదటి ప్రమాద హెచ్చరిక 43 అడుగులు దాటితే జారీ చేస్తారు. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం వరద నీటిమట్టం మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయిని దాటినా, క్రమంగా తగ్గుముఖం పడుతుండటంతో పరిస్థితి అదుపులోకి వస్తుందని అధికారులు భావిస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, నదిలోకి వెళ్లవద్దని అధికారులు సూచించారు.

# స్కూల్ పిల్లలకు భోజన ప్లేట్లు అందించిన దాతలు



**పెనుబల్లి, సెప్టెంబర్ 1(జనం సాక్షి)** పెనుబల్లి మండలం వి.ఎం బంజర్ గ్రామానికి చెందిన దాతలు, కాంగ్రెస్ నాయకులు సహకారంతో స్కూల్ విద్యార్థులకు సోమవారం భోజనం ప్లేట్లు వితరణగా అందించడం జరిగింది.గత నెల 11 న సత్తుపల్లి ఎం ఎల్ ఏ మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా వి యం బంజర్ గ్రామపంచాయతీ యుపిహెచ్ స్కూల్ పిల్లలకు అవసరమైన 90 భోజనం ప్లేట్లు కావాలని హెచ్ఎం పద్మావతి గ్రామ కాంగ్రెస్ నాయకులను అడగడం జరిగింది, దానికి కాంగ్రెస్ నాయకులు ముందుకు వచ్చి ఈ రోజున ప్లేటును పంపిణీ చేయడం జరిగింది,దాతలు శ్రీమతి అడుసుమిల్లి ధనలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులతో పాటు కాంగ్రెస్ నాయకులు ఆచంటి శ్రీనివాసరావు,ఆర్ఎంపీ డాక్టర్ కాంతారావు, వీరబోయిన గురులింగాచారి, గోగినేని రమేష్,మిట్టపల్లి కిరణ్ కుమార్ ముందుకు వచ్చి స్కూలు పిల్లలతో పాటు వి.ఎం.బంజర్ 7, 8 అంగన్వాడి సెంటర్ పిల్లలకు కూడా కలిపి 110 ప్లేట్లను పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేకతోటి కాంతయ్య, మిట్టపల్లి కిరణ్ కుమార్,భూక్యా పుల్లయ్య,వంగా నిరంజన్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోగినేని రమేష్,ఆచంటి శ్రీనివాసరావు,భూక్య ప్రసాద్,వంగా వెంకటేశ్వరరావు,బాజీ నాయక్, వినాయక ప్రసాద్, మిద్దె వెంకటేశ్వరరావు,వాణి పతిరావు, జజ్జారుపు పుల్లయ్య, స్కూల్ టీచర్లు చిన్న రాము, పుల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



### కాంగ్రెస్‌తోనే బీసీలకు న్యాయం - బీసీ సంఘం నాయకులు

**కారేపల్లి, ఆగష్టు01(జనంసాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నా హామీని అమలుకోసం అసెంబ్లీలో బీసీ బిల్లులు ప్రవేశపెట్టిని సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞత తెల్పుతూ బీసీ సంఘాల నాయకులు సోమవారం కారేపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈసందర్బంగా నాయకులు మాట్లాడుతూ బీసీలకు సముచిత స్థానం దక్కాలని ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్నారని, దానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిఫలం అందించిందన్నారు. బీసీలు కాంగ్రెస్ వెన్నంటే ఉండి స్థానిక ఎన్నికలలో మద్దతు ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పగడాల మంజుల, ఇమ్మడి తిరుపతిరావు, గడ్డం వెంకటేశ్వర్లు, పెద్దబోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య, పోలగాని శ్రీనివాస్, బోళ్ల రమేష్, ముత్యాల సురేష్, గమిడి నరసింహారావు, అడప పుల్లారావు, కదారి ఉపేందర్, అనీఫ్, ఎండి యాకుబ్ పాషా, ఎస్‌కే పాష, పిట్టల వెంకటేశ్వర్లు, ఆదెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# టిజిఇజెఎసి ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినోత్సవం





**ఖమ్మం, (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిఇజెఎసి) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్ (ఐడిఓసి) వద్ద పెన్షన్ విద్రోహ దినోత్సవం కార్యక్రమానికి ఉద్యోగులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా గెజిటెడ్, నాన్-గెజిటెడ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దు చేసి, పాత పెన్షన్ స్కీమ్ (ఓపిఎస్) పునరుద్ధరణకు డిమాండ్ చేశారు. నిరసనకారులు సిపిఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, కొత్త పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు. టిజిఇజెఎసి చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రభుత్వం తమ హామీలను అమలు చేయకపోతే, రాష్ట్ర జేఏసీ కమిటీ రూపొందించిన కార్యాచరణ మేరకు ఉద్యోగులు ఉద్యమ బాట పట్టి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తారని గుంటుపల్లి శ్రీనివాసరావు హెచ్చరించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు తమ న్యాయమైన పెన్షన్ హక్కుల కోసం కొనసాగుతున్న ఈ ఉద్యమానికి మద్దతు ఇచ్చి, దీనిని విజయవంతం చేయాలని టిజిఇజెఎసి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిజిఓ సెక్రటరీ మోదుగు వేలాద్రి, రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరు సునీల్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం నాయకుడు మల్లెల రవీంద్ర ప్రసాద్, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు , అధ్యక్షులు రంజాన్, తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, కార్యదర్శి సుబ్బయ్య, ఫణి రాజ్, స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పరిశ పుల్లయ్య, రవి కుమార్, ఆల్ పెన్షనర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు, కార్యదర్శి బి.గోపీచంద్, టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, టిఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శులు జెడ్ ఎస్ జైపాల్ ,గంగవరపు బాలకృష్ణ, హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్జి, జిల్లా ట్రెజరర్ శేష ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్, సూరంపల్లి రాంబాబు, శ్రీనివాసరావు, మధు, పంచాయతీరాజ్ మినిస్టర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం రాజేష్, ఖమ్మం జిల్లా సిపిఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చంద్రకంటి శశిధర్, ఏపీటీఎఫ్ రాష్ట్ర బాధ్యులు విజయ్, జిల్లా బాధ్యులు నాగేశ్వరరావు, వెంగళరావు, మనోహర్, రాజు టీఎన్జీవో మాజీ అధ్యక్షులు పొట్ట పెంజర రామయ్య, టీఎన్జీవో జిల్లా ట్రెజరర్ వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి శ్రీకాంత్, దుర్గాప్రసాద్, ఎర్ర రమేష్, పెద్దినేని రాధాకృష్ణ, మహిళా నాయకురాలు లలిత కుమారి, రాధారెడ్డి, తెలంగాణ వసతి గృహ సంక్షేమ అధికారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు కోటపాటి రుక్మారావు సుమారుగా 300 మంది ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుని నిమజ్జనం







**మధిర, సెప్టెంబర్ 1 జనంసాక్షి:** స్థానిక టీచర్స్ కాలనీ సుందరయ్య నగర్ నందు నెలకొల్పిన విగ్నేశ్వరుడు ఐదు రోజుల పూజా కార్యక్రమం అనంతరం ఆదివారం సాయంత్రం టీచర్స్ కాలనీ కుటుంబ సభ్యులు అత్యంత భక్తి శ్రద్ధలతో డప్పు వాయిద్యాలతో కోలాట ఆటపాటల నృత్యాలతో అంగరంగ వైభవంగా గణనాథుని నిమజ్జనానికి సాగనంపారు. ఉదయం పూజా కార్యక్రమం ముగిసిన తర్వాత లక్కీ డ్రా నిర్వహించారు.ఇందులో బహుమతులుగా క్రాంప్టన్ స్టాండ్ ఫ్యాన్, వెట్ గ్రైండర్ మిక్సర్, గ్యాస్ స్టవ్, టబ్ చైర్ 12 కన్సోలేషన్ ప్రైజులను భక్తులు గెలుచుకున్నారు. తదనంతరం తలుపుల సాంబయ్య మల్లేశ్వరి దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి లడ్డూ వేలం నిర్వహించారు. ఈ లడ్డుని వెలగపూడి హనుమంతరావు కృష్ణవేణి దంపతులు గెలుచుకున్నారు. తదనంతరం స్వామివారి నిమజ్జనసేవ కొనసాగింది.



## ఎస్సీ డిడి గా అదనపు బాధ్యతలు స్వీకరించిన జ్యోతి

**ఖమ్మం, (జనంసాక్షి):** షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఖమ్మం జిల్లా డిప్యూటీ డైరెక్టర్ గా పదవి విరమణ చేసిన కస్తాల సత్యనారాయణ స్థానంలో ఉప సంచాలకులు గా పూర్తి అదనపు బాధ్యతలను జిల్లా బిసి అభివృద్ధి శాఖ అధికారి గుడికందుల జ్యోతి స్వీకరించారు. బాధ్యతలను కస్తాల సత్యనారాయణ అప్పగించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ లు ఎక్కిరాల శ్రీనివాస్, ఎమ్.డి.రహీమొద్దీన్, సముద్రాల శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ లు వంగా వెంకటేశ్వర్లు, ఎమ్.డి అస్లాం ఖాన్, జూనియర్ అసిస్టెంట్ లు పి.రాకేష్, టి.వెంకటేశ్వర్లు, ఎమ్.విజయలక్ష్మి, ఆర్.రమాదేవి, ఎస్. రవి కిరణ్, కల్యాణ్, వసంతరావు, సీతారాములు, సునీత, జిల్లా బిసి అభివృద్ధి శాఖ అధికారి కార్యాలయపు అడ్మినిస్ట్రేటివ్ అధికారి చంద్ర శేఖర్, జూనియర్ అసిస్టెంట్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోదీ మాతృమూర్తి పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు పై ఖండన



**చంద్రుగొండ ఆగస్టు 1 ( జనంసాక్షి):** ఇటీవల నరేంద్ర మోదీ మాతృమూర్తి పై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రాంబాబు నాయక్, మాజీ జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రటరీ గూగుల్ జ్యోతి నాయకులు తెలిపారు. దేశంలోనే ప్రధానమంత్రి మోదీ సారధ్యంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాలను గెలుచుకున్నారని ఆయనపై అక్కసుతో ఆయన మాతృమూర్తి పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు.



## కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలపై బిఆర్ఎస్ పార్టీ నిరసన రాస్తారోకో

కాళేశ్వరం ప్రాజెక్టు పై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణల పై నిరసన ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ కేంద్రంలో జగ్జీవన్ రామ్ చౌరస్తాలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రాస్తా రోకో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న నిరసన వ్యక్తం చేసిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ,భువనగిరి మాజీ శాసనసభ్యులు శ్రీ పైళ్ల శేఖర్ రెడ్డి ,ఆలేరు మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ,బూడిద భిక్షమయ్య గౌడ్ , రాష్ట్ర, జిల్లా, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎర్రజెండా అభ్యున్నతికి తుది శ్వాస వరకు కృషి చేసిన వ్యక్తి కామ్రేడ్ మేకల నారాయణ..

**కల్లూరు ఆగస్టు 01(జనంసాక్షి):**
ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తూ ఎర్రజెండా అభ్యున్నతికి తుది శ్వాస వరకు కృషి చేసిన వ్యక్తి దివంగత నేత కామ్రేడ్ మేకల నారాయణ అని సిపిఎం పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని పెద్ద కోరుకొండ గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్. మేకల నారాయణ సంస్కరణ సభ మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సందర్భంగాసిపిఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, మాట్లాడుతూ, మేకల నారాయణ తన జీవితం మొత్తం ఎర్రజెండాకు అంకితం అయ్యాడని, తాను చివరి క్షణం వరకు ఎర్రజెండా అభ్యున్నతి కోసం పాటుపడినటువంటి వ్యక్తి అన్నారు., కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మత విద్వేషాలు రెచ్చగొట్టడం, బీహార్ ఎన్నికలలో ఓట్లు దొంగతనం చేసిన ఘనత బిజెపికి దక్కిందని విమర్శించారు.,ఈ కార్యక్రమంలోతాత భాస్కర్ రావు, సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం. సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, మండల కమిటీ సభ్యులు ముదిగొండ అంజయ్య, దోమతోటి పుల్లయ్య, వైరా మండల నాయకులు జాన్. పాపయ్య, గ్రామ నాయకులు గోడ మంగయ్య, హుస్సేన్, అబ్బన్న, కామ్రేడ్ నారాయణ కుటుంబ సభ్యులు రామారావు, రవీంద్ర,కూతురు నాగేంద్రమ్మ, పార్టీ అభిమానులు బంధుమిత్రులతో పాటు కాంగ్రెస్ నాయకులు బాల శౌరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ





**భువనగిరి, సెప్టెంబర్ 1(జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. సిపిఎం పోరుబాటలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని భువనగిరి పురపాలక సంఘ కార్యాలయం ముందు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నాను నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనిన్నారు. అర్బన్ కాలనీ వార్డులో డ్రైనేజీ సమస్యలతో లైటింగ్ సిస్టం లేక కాలనీవాసులంతా తీవ్రమైన ఇక్కట్లుకు గురవుతున్నారన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పట్టణ రోడ్లన్నీ గుంతలమైమై ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయన్నారు. ఇందిరమ్మ కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణం జరిగిన వాటర్ పంపిణీ చేసే విషయంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని తెలిపారు. 700 సర్వేనెంబర్ లో పట్టాలిచ్చిన లబ్ధిదారులకు ఇండ్ల స్థలాలను కేటాయించే విషయంలో ఇటు ప్రజాప్రతినిధులు, అటు అధికారులు పేద ప్రజల పక్షాన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కాలం వెళ్ళదీస్తున్నారనిన్నారు. ఇళ్ల స్థలాలను కేటాయించే విషయంలో ప్రభుత్వం పేద ప్రజల పక్షాన నిలబడి ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు అన్నారు. పట్టణంలో అధికంగా ఉన్న కుక్కల బెడదను నివారించి ప్రజలను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రజలు పట్టణంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్న స్థానిక శాసనసభ్యులు పరిశీలనలకే పరిమితం అవుతున్నారు తప్ప సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఆలోచన చేయడం లేదని వారు అన్నారు. ప్రజా ప్రతినిధులు ప్రచారాలు ,ఆర్భాటాలకు పరిమితం అవుతున్నారు తప్ప క్షేత్రస్థాయిలో పనిచేసే విధానం కనబడుటలేదనిన్నారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో 35 వార్డులలోని ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, వనం రాజు, కల్లూరి నాగమణి, పట్టణ కమిటీ సభ్యులు వల్దాస్ అంజయ్య, బర్ల వెంకటేష్ పట్టణ నాయకులు లక్ష్మయ్య, రాములు, బాబు నరసింహ బాలమణి. బట్టు లక్ష్మి... కన్నబోయిన అరుణ. ధనమ్మ లక్ష్మమ్మ హేమలత కళావతి. పాల్గొన్నారు.

# వాన పడితే వాహనదారుల్లో వణుకు

**దమ్మపేట సెప్టెంబర్ 1 (జనంసాక్షి):**
దమ్మపేట మండలంలో గత రాత్రి కురిసిన భారీ వర్షానికి చెరువులు నిండి పొంగిపొర్లతో ప్రధాన రహదారులపై వర్షపునీరు పోటెత్తింది. సరేనా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ప్రభుత్వ పశువైద్యశాలలోకి నీరు భారీగా చేరింది. మండలపల్లి నుంచి సత్తుపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై వర్షపు నీరు ప్రవహించడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దమ్మపేట మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై కొంతమేర వర్షపునీరు పోటెత్తడంతో పాదచారులకు,ద్విచక్ర వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు గురయ్యారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని వర్షాకాలంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లోనవ్వకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.





# వంద పడకల ఆసుపత్రిలో వంద ప్రసవాలు

- రికార్డ్ స్థాయిలో 100 ప్రసవాలు చేసిన ప్రభుత్వ వైద్యులు..
- స్థానిక ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, డిసిహెచ్ఎస్ రవిబాబు ప్రోత్సాహంతో విజయం



**మణుగూరు, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):**
ప్రైవేట్ ఆస్పత్రిలో అందని వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుతుందని మణుగూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సునీల్ అన్నారు. ఆదివారం మణుగూరు ఆసుపత్రిలో జరిగిన ప్రసవం తో ఒక్క నెలలోనే 100 ప్రసవాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ఏరియా ఆసుపత్రులలో భద్రాచలం ఏరియా ఆసుపత్రి ప్రతినెల 100 ప్రసవాలు చేసేవారు. వారిని ఆదర్శంగా తీసుకొని మణుగూరు ఏరియా ఆసుపత్రిలో కూడా 100 ప్రసవాలు చేయాలన్న సంకల్పంతో పనిచేసి మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రి చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా ఆగష్టు ఒక నెలలోనే 100 ప్రసవాలు చేయడం జరిగింది. పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం పెంచేలా మా వంతు కృషి చేస్తున్నామని అన్నారు ఇలాంటి రికార్డు చేరుకోవడానికి మా యందు నమ్మకం ఉంచిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవి బాబు నిరంతర ప్రోత్సాహంతో స్పెషలిస్ట్ వైద్య నిపుణుల్ని నియమించి వారికి అదనపు ఇన్సెంటివ్స్ అందించి ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించటం వల్లే ఇంతటి విజయాన్ని సాధించామని అన్నారు. జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులను ఉన్నత స్థాయిలో ఉంచేందుకు కృషి చేస్తూ ఎప్పటికప్పుడు మార్గ నిర్దేశనం చేస్తున్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వంద ప్రసవాలు సాధించడంలో కృషి చేసిన గైనకాలజీ వైద్యులు పద్మ అజంతా, అనస్థసీయా డాక్టర్ ప్రసాద్ రావు ,ఆర్ యం ఓ జనరల్ మెడిసిన్ డాక్టర్ మూర్తి సాయి మోహన్, పిల్లల వైద్యులు శ్రీదేవి సుప్రియ, రేడియోలాజిస్ట్ డాక్టర్ ప్రణవ్, ఓటి సిబ్బంది ఇతర పేషెంట్ కేర్ %ం% శానిటేషన్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# కాలేశ్వరంపై జస్టిస్ ఘోష్ నివేదిక తప్పుల తడక

- కక్ష తోటే జస్టిస్ ఘోష్ నివేదిక..
- సిబిఐ కి అప్పగించడంపై తుంగతుర్తిలో నిరసన..
- డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ మాజీ ఎమ్మెల్యే.





**తుంగతుర్తి సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** రాజకీయంగా కెసిఆర్ కేటీఆర్ పై బురద జల్లి ప్రజల్లో అప్రతిష్ట పాలు చేసేందుకు తప్పుల తడకగా ఉన్న జస్టిస్ ఘోస్ నివేదికను సిబిఐకి కాంగ్రెస్ ప్రభుత్వం అప్పజెప్పుడాన్ని నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు మెయిన్ రోడ్ పై బైఠాయించి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు జరిగాయని రాష్ట్ర ముఖ్యమంత్రి ఓటుకు నోటుకు దొంగ రేవంత్ రెడ్డి కాలేశ్వరంపై కమిషన్ వేసి కెసిఆర్ ను అవమానించడం తెలంగాణ రైతాంగాన్ని అవమానించడమేనని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై రాజకీయ కక్ష సాధించేందుకు గోష్ నివేదికతో పాటు సిబిఐ ని వాడుకుంటుందని విమర్శించారు. కాంగ్రెస్ తొలి నుంచి కాలేశ్వరం ప్రాజెక్టుపై దుష్ప్రచారం చేస్తూ ఉందని అన్నారు. కెసిఆర్ నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టుతో తుంగతుర్తి నియోజకవర్గ ప్రాంతం సస్యశ్యామలమైందని గుర్తు చేశారు మేడిగడ్డ వద్ద లోపం ఏర్పడక ముందే ఆ ప్రాజెక్టు పై కాంగ్రెస్ దుష్ప్రచార చేసిందని అన్నారు కాలేశ్వరం ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మసి పూసి మారేడు కాయ చేయడంలో సిద్ధహస్తుడని అన్నారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి చావు నోట్లో తలపెట్టి రాష్ట్రం సాధించిన కెసిఆర్ ను అప్రతిష్ట పాలు చేసేందుకు కావాలని కమిషన్ వేసి అవమానపరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు ఇదంతా చంద్రబాబు నాయకత్వంలో రేవంత్ రెడ్డి పనిచేస్తూ బిజెపితో కుమ్మక్కై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణను సిబిఐకి అప్పజెప్పడం అన్యాయమన్నారు కెసిఆర్ ను ప్రజల్లో అప్రతిష్ట పాలు చేసేందుకు రాజకీయ కక్ష సాధించేందుకు నివేదికను వాడుకుంటుందని 650 పేజీల నివేదికను అరగంటలో మాట్లాడమనడం ఎంతవరకు సమంజసం అని అన్నారు నివేదికపై మాజీ మంత్రి హరీష్ రావు వివరణ ఇస్తుంటే కాంగ్రెస్ మంత్రులు పదేపదే అడ్డు తగులుతూ వివరణ ఇచ్చే అవకాశం లేకుండా చేశారని అన్నారు తెలంగాణ రాష్ట్రం సాధించిన ఈ పది సంవత్సరాల కాలంలో రాష్ట్రం సాగు తాగు రంగాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. కెసిఆర్ ను అవమానిస్తే రైతాంగాన్ని అవమానించినట్లే అని అన్నారు ఓటుకు నోటు కేసులో కేసీఆర్ రేవంత్ రెడ్డిని జైల్లో పెట్టాడని కక్ష తోటి ఎలాగైనా కేసీఆర్ ను బదనాం చేయాలని ఉద్దేశంతో కాలేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ వేశాడని అది పూర్తిగా తప్పుల తడకగా ఉందని అన్నారు నివేదికలో ఏమీ లేదని తేలడంతో మానసికంగా ఇబ్బంది పెట్టడానికి కక్ష సాధింపు ధోరణితో సిబిఐకి అప్పజెప్పడం దుర్మార్గ చర్య అని అన్నారు. కెసిఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని అవమానించినట్లేనని అన్నారు కాలేశ్వరం పై ఎలాంటి అవినీతి జరగలేదని అన్నారు తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టి పోరాడిన కేసీఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి తెలంగాణ కోసం ఏనాడు ఉద్యమం చేయలేదని కనీసం జైలుకు కూడా వెళ్లలేదని అన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వ నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు సిబిఐ అంటేనే బిజెపి జేబులో కీలుబొమ్మని చెప్పిన రాహుల్ రేవంత్ తీరా ఇప్పుడు కేసును సిబిఐకి బదలాయించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు. రేవంత్ ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాలేశ్వరం జలాలతో నియోజకవర్గంలోని రైతులు లబ్ధి పొందాలని అది మొత్తం రైతులకు తెలుసు అని అన్నారు. కెసిఆర్ ను మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తే టిఆర్ఎస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని ప్రజాక్షేత్రంలో ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరించారు.

అంతకుముందు మెయిన్ రోడ్ పై ఉన్న తెలంగాణ తల్లి విగ్ర హానికి కాలేశ్వరం గోదావరి జలాలతో జలా భిషేకం చేశారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగేందర్రావు తుంగతుర్తి మద్దిరాల నాగారం తిరుమలగిరి అర్వపల్లి మండలాల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య. ఎస్ఏ రజాక్. కల్లెట్లపల్లి ఉప్పలయ్య. సంకేపల్లి రఘునందన్ రెడ్డి. గుండగాని సోమేశ్ గౌడ్ . . మాజీ వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం యాదవ్ జిల్లా నాయకులు గుండ గాని గాని రాములు గౌడ్ కొమ్మినేని సతీష్ .మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పులుసు యాదగిరి గౌడ్. టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కల్లట్లపల్లి శోభన్ బాబు. దొంగరి శ్రీను. తునికి సాయిలు మురిసెట్టి ఉపేందర్. గాజుల యాదగిరి. గోపగాని రమేష్ పూర్ణ నాయక్ తో పాటు వివిధ మండలాల గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.



కాలేశ్వరం ప్రాజెక్టు పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ కొండమల్లేపల్లి లో సోమవారం తలపెట్టిన రాస్తారోకో కార్యక్రమానికి దేవరకొండ మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ పిలుపు మేరకు ఉమ్మడి పి.ఏ.పల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలుగూరి వల్లపు రెడ్డి ఆధ్వర్యంలో పి.ఏ.పల్లి మండల కేంద్రంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం కొండమల్లేపల్లి లో తలపెట్టిన రాస్తారోకో కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు తరలి వెళ్లారు.

**జనంసాక్షి @ పి.ఏ.పల్లి**



## గాదెపాడు పాఠశాలలో బ్యాగులు, మైక్ వితరణ

**కారేపల్లి, అగష్టు01(జనంసాక్షి) :**

కారేపల్లి మండలం గాదెపాడు ప్రాధమికొన్నత పాఠశాల లో టీఎస్‌యూటీఫ్ నాయకులు బానోత్ మంగీలాల్ చోరవతో అతని మిత్రులు విద్యార్ధులకు సోమవారం స్కూల్ బ్యాంగులు, పాఠశాలకు మైక్ సెట్‌ను వితరణ చేశారు. మను, తృప్తేష్ షా, రామన్, శీరీష, సంజయ్ పంచాల్ ఆర్ధిక సాయంతో తీసుకవచ్చి బ్యాగులు, మైక్ సెట్లను కాంప్లెక్స్ హెచ్ఎం తేజావత్ శారధ చేతుల మీదిగా విద్యార్ధులకు అందజేశారు. ఈసందర్బంగా గాదెపాడు పాఠశల హెచ్ఎం రసకట్ల మల్లేశ్వరరావు దాతలను అభినందించారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు కేవీ కృష్ణారావు, ఉపాధ్యాయులు బిక్కు, కిషన్, మురళి, కృష్ణవేణి, పరమేష్ ,అంగన్వాడీ టీచర్ రాణెమ్మ, గ్రామపెద్దలు వేముల రాముర్తి, కేలోత్ సూర్యకుమార్, గడిపర్తి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**మునుగోడు అక్టోబర్ 01(జనంసాక్షి):**

పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి పథకం అండగా ఉంటుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కళ్యాణ్ లక్ష్మి లబ్ధిదారులకు స్థానిక మునుగోడు మండల కేంద్రంలోని ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మునుగోడు మండల తహసిల్దార్ నేలపట్ల నరేష్ ఆధ్వర్యంలో 66 మందికి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో నున్న గురుకుల పాఠశాలను తన సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ యాదవ్, మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్, జిట్టగోని యాదయ్య,ఆరేళ్ల సైదులు, మందుల బీరప్ప, పందుల నరసింహ, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మునుగోడు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్,విహెచ్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

### నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ



**మునుగోడు సెప్టెంబర్01 (జనంసాక్షి):** మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో జరిగిన నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ 9వ తేదీన మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో జరిగే చేయూత పెన్షన్దారుల సన్నాక సభకు వికలాంగుల ఆత్మ బంధువు వృద్ధుల, వితంతువుల,ఒంటరి మహిళల పెద్దదిక్కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారనీ వృద్ధుల వితంతువులకు 2000 పెన్షన్ 4000 పెంచాలని వికలాంగులకు 4000 నుండి 6000 కు పెంచాలని నరాలుచచ్చుబడి కదలలేనటువంటి వికలాంగులకు 15 వేల పెన్షన్ ఇవ్వాలని కొత్త పెన్షన్ దారులకు పెన్షన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారని తెలియజేశారు. నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్,విహెచ్పిఎస్ నాయకులు కార్యకర్తలు ప్రతి గ్రామం నుండి చేయూత పింఛన్దారులను వృద్ధులను వితంతువులను వికలాంగులను,గీత కార్మికులను,చేనేత కార్మికులను చైతన్యవంతులను చేసి సెప్టెంబర్ 9వ తారీఖున జరిగే సన్నాహక సభకు అధిక సంఖ్యలో తరలించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పందుల అంజయ్య మాదిగ,చండూరు మండల అధ్యక్షుడు ఆకారపు యేసు మాదిగ, మునుగోడు మండల విహెచ్పిఎస్ అధ్యక్షుడు తలారి సహదేవులు,మునుగోడు మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దుబ్బ విజయ్ భాస్కర్ మాదిగ,మర్రిగూడ మండల విహెచ్పిఎస్ మండల కోశాధికారి బొంత దశరథ, ఆంజనేయులు,నాంపల్లి మండల ఉపాధ్యక్షుడు శివ మాదిగ మునుగోడు,పట్టణ అధ్యక్షుడు బోయపర్తి యాదయ్య మాదిగ,పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ మాదిగ,చండూరు మండల ఉపాధ్యక్షులు గంట కంపు రమేష్ మాదిగ,విహెచ్పిఎస్ నాయకులు పరమేష్ ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ మండల మాజీ కార్యదర్శి ఎర్ర లక్ష్మయ్య

**ఎర్ర లక్ష్మయ్య భౌతిక కాయం పై ఎర్ర జెండా కప్పిన కామ్రేడ్లు**



**పి.ఏ.పల్లి,సెప్టెంబర్ 01(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలం అంగడిపేట గ్రామానికి చెందిన సిపిఐ పి.ఏ.పల్లి మండల మాజీ కార్యదర్శి ఎర్ర లక్ష్మయ్య సోమవారం తెల్లవారుజామున తన ఇంటి వద్ద అనారోగ్యంతో అకాలమరణం చెందారు. లక్ష్మయ్య మరణ వార్త తెలుసుకున్న కమ్యూనిస్టులు లక్ష్మయ్య భౌతికకాయంపై ఎర్రజెండా కప్పి,పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,కలకొండ కాంతయ్య, మండల కార్యదర్శి కుంభం జయరాములు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి,పల్లా రంగారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,మండల సహాయ కార్యదర్శి నూనె కాంతారావు, నాయకులు పాల్వాయి రంగారెడ్డి,కల్లు చరణ్ రెడ్డి,వాల్యా నాయక్ తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన

**సంస్థాన్నారాయణపురంసెప్టెంబర్1జనంసాక్షి ):**
కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన, అపర భగీరథుడు కేసీఆర్ గారిపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నర్సింహ్మా ఆధ్వర్యంలో నల్ల కండువాలు ధరించి మండల కేంద్రం లో నిరసన తెలిపిన బీఆర్ఎస్ శ్రేణులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కేవలం కాళేశ్వరం కమిషన్ పేరిట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఇబ్బంది.పెట్టడానికి రాజకీయ కక్షతో వ్యవహరిస్తుందని. కాళేశ్వరం పై తప్పుడు ఆరోపణలతో కేసీఆర్ ని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహ రిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# యశోదమ్మ మృతి బాధాకరం

**మాజీ శాసనసభ్యులు,నల్గొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్**



**పి.ఏ.పల్లి,సెప్టెంబర్ 01(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలం మల్లాపురం గ్రామ మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి మాతృమూర్తి యశోదమ్మ మృతి బాధాకరం అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. యశోదమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఆయన వెంట బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఏలుగూరి వల్లపురెడ్డి,రాయనబోయిన శ్రీను,సుధాకర్ గౌడ్, బొడ్డుపల్లి మహేందర్,దామోదర్,మారుపాక ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.



# గరిడేపల్లిలో త్రాగునీటిసమస్యను పరిష్కరించాలని మహిళలు ధర్నా

**కామేపల్లి,సెప్టెంబర్ 1(జనం సాక్షి):**
మండలంలోని గరిడేపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఆ గ్రామ ప్రజలు గ్రామంలోని బొడ్రా సెంటర్లో ఖాళీ బిందెలతో ధర్నా నిర్వహించారు.సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి గ్రామంలో సక్రమంగా తాగునీరు సరఫరా జరగకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులు పాలు అవుతున్నామని తెలిపారు.మిషన్ భగీరథ నీటి సరఫరా సక్రమంగా జరగడంలేదని అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. పేరుకే గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ ఉందని తెలిపారు. తక్షణమే అధికారులు స్పందించి తమ గ్రామానికి మంచినీరు అందించాలని వారు డిమాండ్ చేశారు.





# రాసాల వెంకన్న మృతి బాధాకరం

**ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి**

**సంస్థాన్ నారాయణపురం. సెప్టెంబర్ 1. (జనంసాక్షి):**
సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రం చెందిన రాసాల వెంకన్న ఆకస్మికంగా ఆదివారం మృతి చెందాడు. వారి మరణ వార్త తెలుసుకొని లివారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ ఆర్థిక సహాయం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్,సింగల్ విండో డైరెక్టర్ ఉప్పల కృష్ణ, సీనియర్ నాయకులు ఎండి అక్బర్ అలీ, రత్తిపల్లి యాదయ్య, బొకారం గణేష్, గొల్లూరి బిక్షపతి, గొల్లూరి పెద్ద బిక్షం, బల్లూరి శివ, మాజీ వార్డ్ మెంబర్ చెరుకుపల్లి భాస్కర్, మరోగోని శంకర్ గౌడ్, రేవనపల్లి గోపాల్, బద్దుల యాదగిరి, శిఖల మెట్ల హేమేందర్, అంతటి స్వామి, గొల్లూరి సీతయ్య, గవ్వల నరసింహ, సిపిఐ నాయకులు గొల్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి..



**చర్ల(జనం సాక్షి)**
చర్ల మండలం రాళ్లగుడానికి చెందిన బండి చంద్రరావు (40) సోమవారం సమీపాలని గోదావరికి చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నదిలో పడి మృతి చెందాడు. గోదావరిలో గల్లంతైన చంద్రరావు మృతదేహాన్ని గాలించి ఒడ్డుకు చేర్చారు. సంఘటన ప్రాంతానికి చేరుకున్న సిఐ రాజు వర్మ ఘటనపై ఆరా తీస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నర్సిరెడ్డి తెలిపారు.

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

**బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు**



ఖమ్మం, సెప్టెంబర్ 01 (జనం సాక్షి)
ఖమ్మం నగరం 53, 57వ డివిజన్లలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమంలో ఖమ్మం నగర బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ శ్రీవిద్య దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదాలు వడ్డించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఇలాంటి దైవ కార్యక్రమాలు చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కమిటీ సభ్యులకు అభినందించాల్సిన విషయం అని అన్ని దానాలలో కెల్లా అన్న దానం మిన్న అని, అన్నం పరబ్రహ్మ స్వరూపం అని పెద్దలు చెబుతుంటారు ఎందుకంటే బంగారం ,డబ్బు ,పదవి ,భూమి ,కార్లు ,బంగళాలు ఇలా ఏది దానంగా ఇచ్చినా ఎంత ఇచ్చినా కూడా ఇంకా ఇంకా కావాలనిపిస్తుంది కానీ వారిలో తృప్తి ఉండదు ఒక్క అన్నదానం చేస్తే మాత్రం తీసుకున్నవారు కడుపు నిండినది ఇంక చాలు అని చెప్పి సంతృప్తిగా లేస్తారు. ఏ దానం ఇచ్చినా దానం తీసుకున్న వారిని మనం సంతృప్తి పరచలేకపోవచ్చు కాని అన్నదానం చేస్తే మాత్రం దానం తీసుకున్నవారిని పూర్తిగా సంతృప్తి పరచవచ్చుఅయన అన్నారు కార్యక్రమంలో 52 డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట్ ,ఇందిర పెద్దలు, నిర్మల్ హృదయ్ స్కూల్ కరస్పాండెంట్ సాంబశివ రెడ్డి , సుధాకర్ రెడ్డి గారు, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**గాయపడ్డ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం : సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్**



**మిర్యాలగూడ ,సెప్టెంబర్ 1 (జనం సాక్షి)**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కార్మికులందరికీ అందించాలని సిఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల చట్టాలను నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని వాటిని తిప్పి కొట్టాలని కోరారు. కేంద్రం తీసుకువచ్చే కొత్త చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం కోసం అమలు చేసే పాత చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల సాధన కోసం బలమైన పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలన్నారు. అనంతరం ఇటీవల గాయాల పాలైన అంకెపాక జానయ్యకు యూనియన్ తరపున 15వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, యూనియన్ నాయకులు బి ఎం నాయుడు, మాజీ అధ్యక్షులు మంద రాజు, గోవర్ధన్ రెడ్డి, నసీర్, బుచ్చిబాబు, వెంకన్న, శ్రీకాంత్ రెడ్డి, కనకమ్మ శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘన కీర్తి ఉన్న పాఠశాల.. వర్షాకాలం వస్తే..

పాఠశాల ఆవరణ మొత్తం

# చిత్తడి చిత్తడే..



○మేధావులను, క్రీడాకారులను అందించిన పాఠశాల..

○నేడు వర్షపు నీటికి నిలయంగా మారిన పాఠశాల..

○బురదలో విద్యను నేర్చుకుంటున్న విద్యార్థులు..

**పెనుబల్లి, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** చుట్టూ పాఠశాల తరగతి గదులు... మధ్యలో విశాలమైన మైదానం.. చూస్తే పాఠశాల అంటే ఇలా ఉండాలి.. అనిపించే%శీ%త రూపం ఆ పాఠశాలది.. కానీ...వర్షాకాలం తప్ప మిగతా కాలాల్లో పై వాక్యాలు అక్షర సత్యాలు... వర్షాకాలం వస్తే అంత విశాలామైన మైదానం నీటిమయం..బురదమయం..ఇది పెనుబల్లి మండల కేంద్రంలో ఉన్న వివిం బంజర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిస్థితి... పాఠశాల పుట్టినప్పుడు నుండి ఎంతోమంది మేధావులను, క్రీడాకారులను అందిస్తూ ఘన కీర్తిని సంపాదించుకున్న పాఠశాల, నేడు 400 మంది విద్యార్థులు, 40 మంది స్టాఫ్, మూడు హాస్టళ్ల నుండి, గ్రామాల నుండి ఈ పాఠశాలకు వచ్చే విద్యార్థులు,ఇంత పేరు ప్రఖ్యాతలు ఉన్న ఈ పాఠశాల వర్షాకాలం వస్తే చాలు చిన్న వర్షం పడ్డా నీరు నిల్వ ఉంది పాఠశాల మైదానం చిత్తడి చిత్తడిగామారిపోతుంది, పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది... పాఠశాలలో విద్యార్థులు ప్రజ్ఞ చేయటానికి కూడా అసౌకర్యంగా ఉంటుంది. మండలంలో ఉన్న అన్ని పాఠశాలలకు ఆదర్శంగా ఉండాల్సిన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వర్షపు నీటితో తనకం తనకం లాడుతుంది విస్తారంగా ఉన్న మైదానం వర్షాకాలం వచ్చిందంటే నిరుపయోగంగా మారుతుంది, చినుకు పడ్డా వర్షపు నీరు బయటకు పోయే పరిస్థితి లేదు, కొద్దిపాటి వర్షానికైనా మడుగులా మారుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకవర్గం వారు



స్పందించి పాఠశాల మైదానంలో వర్షపునీరు నిలవకుండా గట్టి చర్యలు, ప్రత్యామ్నాయ మార్గాలు చేపట్టాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు వేడుకుంటున్నారు.



### ఎస్సీ కార్పొరేషన్ నిధులతో

## సీసీ రోడ్లకు శంకుస్థాపన

**చింతలపాలెం (జనంసాక్షి) :** సూర్యపేట జిల్లా,చింతలపాలెం మండలం,దొండపాడు గ్రామంలో నీటిపారుదల,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో ఎస్సీ కార్పొరేషన్ నిధుల నుంచి మంజూరు అయినా15 లక్షల నిధులతో దొండపాడు ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు పనులు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి,సీనియర్ నాయకులు గోపిరెడ్డి పుల్లారెడ్డి,ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఉపాధ్యక్షులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గ్రంథాలయం చైర్మన్ వేల్పుల హనుమ రెడ్డి,నక్కగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు శంకరాచారి,మండల ఐఎన్టియుసి అధ్యక్షులు రవీంద్ర,కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంగల నాగవేణు,పిట్టల కాశయ్య ,బారెడ్డి మోహన్ రెడ్డి,నన్నేపంగు శేఖర్, రేపాల రవికుమార్,చిన్నబ్బాయి,చింతల పాలెం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ దొంగల కార్తీక్ యాదవ్,ఎస్సీ కాలనీ యువకులు,పెద్దలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాలేశ్వరం ప్రాజెక్టుపై వేసిన కమీషన్ ను ఎత్తివేయాలి

### హాలియా చౌరస్తాలో నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ బైఠాయించి ధర్నా

**హాలియా సెప్టెంబర్ 01 జనంసాక్షి**

కాళేశ్వరం ప్రాజెక్టు పై రాష్ట్ర ప్రభుత్వం వేసిన కమిషన్ ను వెంటనే ఎత్తివేయాలంటూ డిమాండ్ చేస్తూ సోమవారం నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగతు పట్టణంలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వ వైఖరి సరైందికాదన్నారు.కాంగ్రెస్ పార్టీ రెండు సంవత్సరాల కాలంలో అబద్ధపు కల్పన మాయ మాటలు చెప్పి దుర్మార్గమైన ఆలోచనల తోటి అధికారంలోకి వచ్చిందని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఇచ్చిన హామీలనునెరవేర్చలేదన్నారు.రేవంత్ రెడ్డి చేతకాని దద్దమ్మ కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుపెట్టుకొని ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ 420 హామీలు తుంగలో తొక్కారని ఆయన విమర్శించారు.పార్లమెంటు ఎన్నిక వచ్చిందంటే కాళేశ్వరం ప్రాజెక్టు అంటాడు స్థానిక ఎలక్షన్స్ వచ్చిందంటే కాళేశ్వరం ప్రాజెక్టు అంటాడు కానీ ప్రజలకు చేసిందేమీ లేదనిఆయన విమర్శించారునీకు దమ్ముంటే కాళేశ్వరం ప్రాజెక్ట్ పై చర్చ జరపాలని ఆయన డిమాండ్ చేశారునాగార్జున సాగర్ నీళ్లు ఆంధ్రకు పోతుంటే తెలంగాణా ప్రజలకు నీళ్లు ఇవ్వడం మరిచిపోయి బీ ఆర్ యస్ నాయకులను విమర్శించడం సిగ్గుచేటు అన్నారు.బిజెపి ప్రభుత్వం పట్టుకొని కాళేశ్వరం ప్రాజెక్టు పై కేసులు వెయిస్తూ కేసీఆర్ ను అనగతొక్కలని చూసిన మీరేమీ చేయలేరని ఆయన పేర్కొన్నారు. ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు వడ్డే సతీష్ రెడ్డి కామర జానయ్య బిక్ష నాయక్ సురభి రాంబాబు సైదాచారి పిడిగం నాగయ్య . రవి నాయక్ పొదిలి శ్రీను బి ఆర్ ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## హరిజనవాడ హైస్కూల్ కు మైక్ సెట్ వితరణ

**మధిర, సెప్టెంబర్ 1 జనంసాక్షి:**
మధిరలోని జిల్లా పరిషత్ హరిజనవాడ హైస్కూల్ కు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు కుంచం కృష్ణారావు సౌజన్యంతో దాతలు కొత్తూరి రాజేష్, భార్గవి దంపతులు మహబూబాబాద్ (USA) ఆర్థిక సహకారంతో పదివేల రూపాయల విలువగల మైక్ సెట్ ను (DJ) హై స్కూల్ హెచ్ఎం విజయ శ్రీ కి అందించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మధిర సేవాసమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారు గుండ్ల వెంకట లక్ష్మీ నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శి కాజా చక్రధరరావు,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం అధ్యక్షులు కపిలవాయి జగన్ మోహన్ రావు, శ్రీ వేణుగోపాలస్వామి గీతా మందిరం అధ్యక్షులు సూర్య ప్రకాశరావు, వాసవి క్లబ్ సీఎంఆర్ జిల్లా ఇన్చార్జి ఇరుకుల్ల సురేష్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.







## మృతురాలి కుటుంబానికి మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకరన్న ఆర్థిక సాయం

**సంస్థాన్ నారాయణపురం. సెప్టెంబర్ 1. (జనంసాక్షి ):** సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన గుర్రం మనేమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మానేమ్మ నిరుపేద కుటుంబం కావడంతో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకరన్న దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. విషయం తెలుసుకోని మృతురాలి అంత్యక్రియల కోసం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ కార్యకర్తల ద్వారా కుటుంబ సభ్యులకు



అందజేశారు.ఆర్థిక సహాయం అందుకున్న మృతురాలి కుటుంబ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకరన్న గారికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ 5,000/- ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, నాయకులు పాశం కృష్ణ యాదవ్, రాసాల వేంకటేష్,గుండమల్ల సతీష్,ఉప్పల అంజనేయులు,చిలువేరు ముత్యాలు,చిలువేరు శంకర్,చిలువేరు శ్రీనివాస్,రాపర్తి కరుణకార్ గౌడ్, పేరా రమేష్,సుర్వి వేంకటేష్ గౌడ్,చిలువేరు జంగయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా విఘ్నేశ్వరుని ఆశీస్సులతో వర్ధిలాలి

### పలు గణేష్ మండపాలను సందర్శించిన కాంగ్రెస్ నాయకులు

### విఘ్నేశ్వరుని దర్శించుకున్నఎస్.ఐ హరిత







**కల్లూరు సెప్టెంబర్ 01(జనంసాక్షి)**
కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని కప్పలబంధంరోడ్ , రామానగర్ కాలనీ, పుల్లయ్య బంజర రోడ్ లోని రజక సంఘం, గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపాలలో కొలువుతీరిన గణేష్ ఉత్సవమూర్తులను గణేష్ ఉత్సవాల నిర్వా కమిటీ సభ్యులు, బ్రాహ్మణోత్వముల ఆధ్వర్యంలో సాంప్రదాయ బద్ధంగా భక్తుల ఆదరాభిమానాలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉత్సాహంగా గత ఆరు రోజులుగా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఆయా మండపాలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగు సత్యంబాబు పలువురు పార్టీ శ్రేణులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా విగ్నేశ్వరుని దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడిపంటలతో విఘ్నేశ్వరుని ఆశీస్సులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కప్పల బంధం రోడ్డులోని సట్టేరు కుంట సమీపంలోపరిసర ప్రాంతం నివాసులు భక్తితో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రుల మండపం వద్ద గణేష్ ఉత్సవ మూర్తిని స్థానిక ఎస్సై డి హరిత సందర్శించి పూజలు నిర్వహించారు. గణేష్ నిమజ్జనానికి సంబంధించిన పలు సూచనలను ఉత్సవ కమిటీ నిర్వాహకులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పలువురు మహిళలు స్థానిక ఎస్సై డి హరితను శాలువాలతో ఘనంగా సత్కరిం చారు. రామానగర్ కాలనీ, రజక వీధి, సట్టేరు కుంట, తదితర ప్రాంతాల్లోని గణపతులను నవరాత్రి ఉత్సవ కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యం లో భాజా భజంత్రీలతో, కోలాటం నృత్యాలతో, జై గణేష్ మహారాజ్ కి జై అంటూ కోలాహలంగా నిమజ్జనం చేశారు. ఆయా మండపాల వద్ద జరిగిన కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహారావు పొన్నూరు వెంకటేశ్వరరావు, ఇల్లూరు కృష్ణ, వెంకటేశ్వరావు, నాగరాజ్, శ్రీనివాసరావు,సుబ్బారావు, రాజబోయిన శ్రీనివాసరావు కుంచాల వీరయ్య బొల్లం మీసాలకృష్ణ బొల్లం వెంకటేశ్వరావు బొడ్డుస్వామి, బొడ్డుకృష్ణ ,దుర్గారావు, రాజేష్, మహిళా భక్తులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# డి.వై.ఎఫ్.ఐ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా చింతల.రమేష్

### 33 మందితో నూతన జిల్లా కమిటీ




**ఖమ్మం, (జనం సాక్షి):**
భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డి.వై.ఎఫ్.ఐ) ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షుడిగా చింతల రమేష్, కార్యదర్శిగా బొడ్డు మధు లు, ఎన్నికయ్యారు. 33 మందితో నూతన జిల్లా కమిటీ,13 మందితో ఆఫీస్ బ్యారర్లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట.రమేష్ వెల్లడించాడు. స్థానిక యన్.ఎస్.పి క్యాంపు మంచికంటి భవన్ లో డి.వై.ఎఫ్.ఐ జిల్లా 21వ మహాసభ ఉత్సహపూరితంగా జరిగింది. మహాసభలో యువత,ప్రజా సమస్యలపై పలు తీర్మానాలు చేశామని జిల్లాలో బలమైన యువజనోద్యమం నిర్మించి,యువత సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తాం అన్ని నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల.రమేష్, బొడ్డు.మధు లు తెలిపారు. మహాసభలో నూతన జిల్లా ఉపాధ్యక్షులుగా షేక్.నాగుల్ పాషా, రావులపాటి.నాగరాజు, భుక్య.ప్రసాద్, మెట్టెల.సతీష్, సహాయ కార్యదర్శులుగా వద్రణపు.మధు, కూచిపూడి.నరేష్, ఆదేర్ల.వినయ్, యంగ్ ఉమెన్ కమిటీ ధన లతో పాటు జిల్లా కమిటీ సభ్యులుగా ఖమ్మం డివిజన్ నుండి శీలం.వీరబాబు, యర్రా.సాయి, యాటా.రాజేష్, షేక్.రెహమాన్, కొంగర.నవీన్, పాలేరు డివిజన్ నుండి రాసాల.నవీన్, చిర్ల.చక్రి, గడ్డం.సిద్దు, గుడిపూడి.అరవింద్, ధోనేపల్లి.వినయ్, భుక్య.వనజా, అల్లి.శ్రీను, మధిర డివిజన్ నుండి దివ్వెల. వీరాంజనేయులు, షేక్.సైదులు, నరేష్, రాంబాబు, ,వైరా డివిజన్ నుండి చిన్నబాబు,ధీరజ్,షేక్.అజాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారనీ వారు తెలిపారు. నిరుద్యోగులకు,యువతి,యువకులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఖమ్మం జిల్లాలో స్థానిక పరిశ్రమలు నిర్మించి ఉద్యోగ అవకాశాలను కల్పించాలని తదితర సమస్యలపై పలు తీర్మానాలు చేశామని, సమస్యల పరిష్కారానికి భవిష్యత్ లో బలమైన యువజనోద్యమం నిర్మించి సమరశీల పోరాటాలకు సిద్ధం అవుతున్నమని నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు చింతల.రమేష్,బొడ్డు.మధు లు తెలిపారు.

# హెచ్సీఏ లీగ్స్ లో అద్భుతంగా రాణించిన భద్రాచలం క్రీడాకారులు







సులభతరం చేశాడు. ఈ ముగ్గురు క్రీడాకారులను, వారికి శిక్షణ ఇచ్చిన చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ కుప్పాల శరణ్ తేజను పలువురు అభినందించారు. ఈ యువ ప్రతిభావంతులు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

## సీఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి



**పినపాక, సెప్టెంబర్ 01 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ లో ఈనెల 3న సీఎం రేవంత్ రెడ్డి పర్యటిస్తారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం తెలిపారు. సీఎం పర్యటనపై ఆయన సోమవారం పినపాక మండలం మల్లారం గ్రామపంచాయతీ వద్ద మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోని ప్రతీ కార్యకర్త సమన్వయంతో పనిచేసి సీఎం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. భారీ సంఖ్యలో జన సమీకరణ చేస్తామని , సుమారు 5000 మంది పినపాక మండలం నుండి సభకు హాజరవుతారని తెలిపారు.

## శ్రీ లక్ష్మీగణపతి ఆలయంలో ఉండ్రాళ్ల పూజ



**బూర్గంపహాడ్ సెప్టెంబరు 01 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక శ్రీలక్ష్మి గణపతి ఆలయంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గణనాథునికి ఆలయ పూజారి, భక్తులు ఉండ్రాళ్ల పూజ నిర్వహించారు. భక్తులు తాము ఎంతో భక్తి శ్రద్ధలతో తయారుచేసిన ఉండ్రాళ్లను ఆలయంలో గణనాథునికి సమర్పించి పూజ నిర్వహించారు. అనంతరం భక్తులకు ఆలయకమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు మహిళలు, గ్రామస్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలి

### పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్



**ఖమ్మం రూరల్,సెప్టెంబర్ 01:(జనం సాక్షి)**
అర్హులకే ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని పాలేరు డివిజన్ సీపీఎం కార్యదర్శి బండి రమేష్ అన్నారు.సీపీఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో సర్వే నిర్వహించగా అ సర్వేలో అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించారన్న విషయం నిర్ధారణ అయిందన్నారు.అనర్హులకు ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించడాన్ని నిరసిస్తూ మండలంలోని జలగం నగర్ వద్ద గల మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీపీఎం ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బండి రమేష్ మాట్లాడుతూ.... ఖమ్మం రూరల్ మండలంలో శివారు గ్రామాలు కలుపుకొని 65 గ్రామాలు ఉన్నాయని,ఈ గ్రామాల్లో వేలమంది నిరుపేదలు నివసిస్తున్నారని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ సభ్యులకు,భూములు, ఇళ్ళు ఉన్నవారికే మరల ఇళ్ళు కేటాయించడం దుర్మార్గమైన చర్య అన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని,ఉచిత బస్సు ఫ్రీ అనే ఒక గ్యారెంటీతో మాత్రమే కాంగ్రెస్ 20 నెలల పాలన నెట్టుకొచ్చిందని,ఇప్పటికైనా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి,ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలన్నారు.57 ఏళ్లు నిండిన వృద్ధులకు ఆసరా పెన్షన్లు,రైతు బంధు,రుణమాఫీ తక్షణమే అమలుచేయలన్నారు.ప్రతి మహిళకు నెలకు 2500,భూమిలేని నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.యూరియా లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారని,రైతులకు సరిపడా ఏరియాను తక్షణమే కేంద్రంతో పొట్లాడైనా సాధించాలన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో అనేక సమస్యలు తాండవిస్తున్నాయని ఎన్నిసార్లు అధికారులకు,ప్రభుత్వానికి మొరపెట్టుకున్న పరిష్కారం కావడం లేదని విమర్శించారు. సమస్యలు పరిష్కారం కానీ పక్షంలో ప్రజలను సమీకరించి సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలో, పోరాటాలు నిర్వహిస్తామని,ప్రభుత్వ కార్యాలయాలు, ఎమ్మెల్యేలు మంత్రుల ఇళ్ళు ముట్టడిస్తామని హెచ్చరించారు.పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవికి అందజేశారు.ఈ ధర్నాలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్,నాయకులు పొన్నెకంటి సంగయ్య,పీ.మోహన్ రావు, వడ్లమూడి నాగేశ్వరరావు,తోట పెద్ద వెంకటరెడ్డి ,పెండ్యాల సుమతి,భూక్య నాగేశ్వరరావు, ఏటుకూరి ప్రసాదరావు,పాపిట్ల సత్యనారాయణ, ధనియాకుల రామయ్య,రాజశేఖర్,వట్టి కోట నరేష్,ప్రతాపనేని వెంకటేశ్వర్లు,చావా నాగేశ్వరరావు, కొండం కరుణాకర్,ఏపూరి వరకుమార్,శ్రీను,దొడ్డ వెంకటప్పయ్య,ఆర్వపల్లి శ్రీను,తోట నరేష్ రెడ్డి,పేరాల వీరబాబు, మునగాల లాల్ బాబు,గాయత్రి,రాంబాబు, నాగయ్య,ఉపేందర్,శ్రీనివాసరావు,వెంకటయ్య, రామయ్య, యాదగిరి, రామకృష్ణ, నాగరాజు, ఆంటోనీ, బాలరాజు, లక్ష్మయ్య,సురేష్,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల సాధన సమితి చేసిన పోరాటలతోనే రిజర్వేషన్లు సాదించుకున్నాం

## బీసీ నేత ధనుంజయ నాయుడు



**హుజూర్ నగర్, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ హక్కుల సాధన సమితి చేసిన పోరాటాల ఫలితమమే నేడు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించుకున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. సోమవారం ఆయన హుజూర్ నగర్ లోని బీసీ భవన్ లో బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించిన వెనక తమ సంఘం నిరంతర పోరాటం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో 600 మండలాల్లో తమ సంఘం కార్యకర్తలు చేసిన ధర్నాలు రాస్తరోకోలు, నిరసన ప్రదర్శనలు, రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సులు ప్రజాస్వామ్య పద్ధతుల్లో చేసిన అసమాన పోరాటాల ఫలితంగానే బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు సంక్రమించాయని, అనేకమంది బీసీ ఉద్యమాన్ని బీసీ కులాలను అడ్డం పెట్టుకొని తరచూ పార్టీలు మారుతూ అనేకమైన ఉన్నత పదవులు పొందుతూ కోట్లాది రూపాయల అక్రమ సంపాదన అనుభవిస్తూ బీసీలకు ద్రోహం చేసే పార్టీలలో చేరి బూటకం సత్యాగ్రహ దీక్షలు చేసినవారికి ఇది చెంపపెట్టు లాంటిదని ఆయన అన్నారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ కనీసం బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించాలని తీర్మానం చేస్తానికి కూడా భయపడి, దాక్కున్నవారు బీసీల గురించి మొసలి కన్నీరు కార్చారని.. కారుస్తున్నారని ఏది ఏమైనప్పటికి కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాష్ట్ర ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యల్లావుల రాములు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు అశోక్, పసుపులేటి సోమయ్య, శ్రీనివాస్ జక్కుల రమణ, ప్రసాద్ ఉన్నారు.

# మాజీ మంత్రి దామన్నను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి



**తుంగతుర్తి సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ని సోమవారం తుంగతుర్తి లోని ఆయన స్వగృహంలో తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ పరామర్శించారు. మాజీ మంత్రి దామన్న గత కొన్ని నెలలుగా అస్వస్థతతో బాధపడుతున్నారు. ఈ మేరకు ఆయన యోగక్షేమాలను అడిగి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు ఆయన వెంట టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గుజ్జ యుగంధర్ రావు తోపాటు పలువురు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

## ఇస్రో శాస్త్రవేత్త జక్కుల సాయి కుమార్



**చంద్రుగొండ, ఆగస్టు 1 (జనంసాక్షి):** అశ్వారావుపేట నియోజకవర్గంలోని అన్నపు రెడ్డిపల్లి మండలం, ఎర్రగుంట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటైన శాస్త్ర ప్రయోగశాల ప్రారంభోత్సవం ఈరోజు ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) శ్రీహరికోట కేంద్రానికి చెందిన సీనియర్ శాస్త్రవేత్త జక్కుల సాయి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రయోగశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విద్యార్థులు విజ్ఞాన దృక్ప థాన్ని అలవరచుకొని, శాస్త్రవేత్తలుగా ఎదగాలి" అని ఆకాంక్షించారు. మండల విద్యాధికారి ఉండేటి ఆనంద కుమార్ మాట్లాడుతూ, పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రయోగశాలను విద్యార్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. గత సంవత్సరం అక్టోబర్ 24న ఎర్రగుంట పాఠశాల నుండి విద్యార్థులు మరియు ఉపాధ్యా యులు ఇస్రో కేంద్రాన్ని సందర్శించిన స్మృతిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అనంతరం శంకర్ మహదేవన్ మాట్లాడుతూ, శాస్త్రీయ దృక్పథం విద్యార్థుల్లో ఉండాలని ప్రేరేపించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు వసంత, ప్రమీల రాణి, ప్రసాద్, సునందరెడ్డి, సుశీల, రాజ్య లక్ష్మి, బాబూరావు, వెంకటేశ్వరరావు, మీరా సాహెబ్, శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దశదిన కర్మలో పాల్గొన్న మాజీ సీఎల్పీ కుందూరు జానారెడ్డి

**హాలియా సెప్టెంబర్ 1 జనంసాక్షి** హాలియా మున్సిపాలిటీ అనుములకు చెందిన గోలి రామిరెడ్డి ఇటువంటి కాలంలో మృతి చెందారు సోమవారం నాడు మాజీ శిల్పి నేత కుందూరు జానారెడ్డి నల్గొండ జిల్లా ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి గోలు రామిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి రామ్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి లింగారెడ్డి అనుముల మండల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జన ఊరేగింపులకు డీజేకీ అనుమతులు లేవు

## చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు : బోనకల్ ఎస్సై



**బోనకల్ , సెప్టెంబర్ 01, (జనంసాక్షి):** బోనకల్ మండల పరిధిలోని గ్రామాల్లో వినాయక నిమజ్జనానికి డీజేకి ఎటువంటి అనుమతులు లేవని ఎవరైనా చట్టాన్ని వ్యతిరేకించి డీజేను పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పొదిలి వెంకన్న హెచ్చరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయకుని నిమజ్జన ఊరేగింపులో రాజకీయాలకు సంబంధించిన పాటలుగాని, పెద్ద పెద్ద సౌండ్ బాక్సులతో ప్రజలకు ఇబ్బంది కలిగించినా, గొడవలు పెట్టుకున్న చట్టపరంగా తీసుకుంటామన్నారు. నిమజ్జనానికి కేటాయించిన సమయంలోనే మాత్రమే ఊరేగింపును ముగించుకుని నిమజ్జనాన్ని ప్రశాంతంగా పూర్తి చేయాలని కోరారు. అత్యుత్సాహంతో అల్లర్లకు పాల్పడిన, బైకులతో రేసులు చేసిన, డీజే లను ఉపయోగించిన వెంటనే ఆ వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జన ఊరేగింపు కొనసాగాలని మండలం మొత్తం పోలీస్ శాఖ పరిరక్షణలో ఉందని ప్రతి ఒక్కరూ దీనికి సహకరించాలని ఎస్ఐ పొదిల వెంకన్న కోరారు.

# తక్షణమే రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలి

**కోదాడ, సెప్టెంబర్ 1 (జనం సాక్షి)** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు తక్షణమే యూరియా సరఫరా చేసి ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డిఓ సూర్య నారాయణకు అందించారు. రైతులు యూరియా కోసం గంటల తరబడి క్యూ లైన్ లో వేచి ఉన్న యూరియా దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జాతీయ నాయకులు దొడ్డ వెంకటయ్య, ఏఐటీ యూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస రావు, మాతంగి ప్రసాద్, గెల్లి పుల్లయ్య, రాజు, భూక్య గోపాల్, నాగేశ్వరరావు, నరసింహారావు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



# బాధిత రైతులను ఆదుకోవాలి

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి



**బోనకల్, సెప్టెంబర్ 01 ( జనంసాక్షి) :** భారీవర్షాలకు పంటలు దెబ్బ తిన్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బాధిత రైతులను ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నరసింహ రావు డిమాండ్ చేశారు. బ్రాహ్మణ పల్లిలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను సిపిఐ మండల కార్యదర్శి తో కలిసి సోమవారం పశీలించారు. ఈ సందర్భంగా పారుపల్లి నరసింహ రావు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పంట పొలాలను వరదలు ముంచెత్తాయని, పంటలు నీట మునగడంతో పాటు ఇసుక మేటలు వేశాయన్నారు. పంట పొలాలను పరిశీలిస్తే తిరిగి సేద్యంకు పనికి రాకుండా అయ్యాయని, ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టాలను అంచన వేసి, బాధిత రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఎకరానికి రూ.30 వేలు పంట నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి గుడిద కృష్ణ, ఏలూరి రమేష్, గుడిద నాగేశ్వరావు, వంగాల నరసింహ, వంగాల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం అందరికీ అందుబాటులో ఉండాలి

## మద్దిశెట్టి సామెలు



**చంద్రుగొండ, ఆగస్టు 1 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నూతనంగా ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులు మరియు కుటుంబ న్యాయస్థానాల స్థాపనకు కృషి జరుగుతోందని, తెలంగాణ, ఎన్సీపీ పార్టీ, ఎన్.డి.ఎ అలయన్స్. రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామెలు పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన కేంద్ర సామాజిక న్యాయ శాఖ మంత్రి శ్రీ రాందాస్ అథవాలే కి, అలాగే తెలంగాణ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం గౌరవ ప్రధాన న్యాయమూర్తి కి లేఖలు రాసినట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఇలాంటి ప్రత్యేక కోర్టులు లేకపోవడం వల్ల ప్రజలు ఖమ్మం వరకు వెళ్లాల్సి వస్తోందని, ఇది సామాన్యులపై ఆర్థిక భారం పెంచుతుందని, సమయాన్ని వృథా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పేద ప్రజలు ఖర్చు భరించలేక న్యాయాన్ని కోల్పోతున్నారు. కుటుంబ సమస్యలు, వారసత్వ వివాదాలు, ఎస్సీ-ఎస్టీ కేసులు దీర్ఘకాలంగా వాయిదా పడుతున్నాయి. మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు కోర్టుల వరకూ చేరడం కష్టంగా మారుతోంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కోర్టులు ఏర్పాటు చేయడం వల్ల స్థానికులకు తక్షణ న్యాయం అందుబాటులోకి వస్తుందని మద్దిశెట్టి స్పష్టం చేశారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్

## శిదిలావస్థలో ఉన్న హాస్పిటల్ భవనాలను కూల్చి కొత్త భవనాలను నిర్మించాలని జిల్లా వైద్యాధికారి కి వినతి పత్రం

**భువనగిరి, సెప్టెంబర్ 1 (జనంసాక్షి)**

సీజనల్ వ్యాధులను అరికట్టాలని, ప్రభుత్వ హాస్పిటళ్లలో మెరుగైన సౌకర్యాలను కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా డీఎంహెచ్ ఓ కి ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా అధ్యక్షుడు మారుజొాడు సిద్దేశ్వర్, భూదాన్ పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ తదితరులు పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ హాస్పిటళ్లలో వైద్య సౌకర్యాలు నామమాత్రంగానే ఉన్నాయని, వర్షాకాలంలో పాముకాట్లు, సీజనల్ వ్యాధులు ప్రాణహాని కలిగిస్తున్నాయని, స్థానిక పీహెచ్‌సీలు, సబ్‌సెంటర్లలో అవసరమైన వైద్యం అందుబాటులో లేక ప్రజలు ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లకు వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అనేక ప్రభుత్వ హాస్పిటల్ భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని, వర్షాకాలంలో స్లాబులు కురవడం వల్ల రోగులు, వైద్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భూదాన్ పోచంపల్లి ప్రభుత్వ హాస్పిటల్ పరిస్థితి కూడా ఇదే స్థితిలో ఉందని, వర్షపు నీరు నిలువడంతో రోగులు, సిబ్బంది అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా వాచ్‌మెన్ లేకపోవడంతో రాత్రి డ్యూటీ వైద్యులు భద్రతా సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు.






భూదాన్ పోచంపల్లి ప్రభుత్వ హాస్పిటల్ బిల్డింగ్ మరమ్మతులు తక్షణమే చేయాలని, వర్షపు నీరు రాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలోని ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రతి ప్రభుత్వ హాస్పిటల్‌లో వాచ్‌మెన్‌లను నియమించాలని, కాంట్రాక్ట్ వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని విభాగాల వైద్యులను నియమించి, నాణ్యమైన మందులు సరఫరా చేయాలని, శిథిలావస్థలో ఉన్న హాస్పిటల్ భవనాలను కూల్చి కొత్త భవనాలను నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట ధర్నా చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిరబోయిన బాలకృష్ణ, కొండే బీరయ్య, వడ్లకొండ నాగరాజు, మండల నాయకులు పోతగల నరసింహ, సుంచు రాములు, పి. సతీష్, బి. భాస్కర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## కుల మతాలకు అతీతంగా వేడుకల్లో పాల్గొంటున్న వార్డు ప్రజలు

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**

అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పదని మాజీ కౌన్సిలర్,మాజీ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ బత్తుల ఝాన్సీ రమేష్ అన్నారు.జిల్లా కేంద్రంలోని 43వ వార్డ్ నెహ్రూ నగర్ లో మాజీ కౌన్సిలర్ బత్తుల ఝాన్సీ రమేష్ సౌజన్యంతో జరుగుతున్నగణేష్ నవరాత్రి ఉత్సవాల 37వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన వినాయకుని విగ్రహం వద్ద సోమవారం డాక్టర్ కందుల శ్రీరామ్ కుమార్ స్రవంతి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 37 సంవత్సరాలుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ వినాయక చవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.ఆ గణనాథుని దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కులమతాలకు అతీతంగా వార్డు ప్రజలందరూ ఈ వేడుకల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు.ఉత్సవ కమిటీ వారికి సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దాతలు మట్టపల్లి లింగయ్య సత్యవతి, యాపాల వెంకటరెడ్డి అరవింద, బత్తుల కౌసల్య దశరథ, మహమ్మద్ రఫీ కరీమున్నీసా బేగం, పటేల్ వంశీకృష్ణారెడ్డి, మాందాసు కిరణ్ గౌడ్ లక్ష్మి, బత్తుల వెంకటరాజు రమణమ్మ, సుంకర సందీప్ శ్రావణి, పర్వీన్ బేగం, సభ్యులు బత్తుల నాగరాజు, మెకానిక్ మస్తాన్, వెంకన్న, రఘు, శ్రీనివాస్, లింగయ్య, రమణి, రమణ, ప్రమీల, నిర్మల, రేణుక తదితరులు పాల్గొన్నారు.



# అన్ని దానాల కంటే అన్నదానం మహా గొప్పది

### హాలియా సిఐ సతీష్ రెడ్డి

**హాలియా సెప్టెంబర్ ఫస్ట్ జనంసాక్షి :**

అన్ని దానాల కంటే అన్నదానం మహా గొప్పదని హాలియా%ఱ% సిఐ సతీష్ రెడ్డి ఎస్సై సాయి ప్రశాంత అన్నారు సోమవారం నాడు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద మహా అనుధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం హారిషనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి కిరాణా అసోసియేషన్ అధ్యక్షులు చిట్టిపోలు శ్రీనివాసులు జిల్లా ఆర్యవైశ్య నాయకులు చీదళ్ళ లింగయ్య వీరమళ్ళ కృష్ణయ్య ఊర వేణు కిరాణం అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు వీరమల్ల కృష్ణయ్య కొండూరు వెంకటేశ్వర్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు మహాధర్నా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్






**భువనగిరి (జనంసాక్షి):**

భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో నేడు కలెక్టర్ ఆఫీస్ వద్ద స్థానిక సమస్యల పై మహా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అమలు కానీ హామీలు ఇచ్చి యువకులను,మహిళలను వృద్ధులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి ఓటు చోరీ చేశారని, కేంద్ర ప్రభుత్వం సబ్సెంట్గా రాష్ట్రానికి యూరియా అందించిన రాష్ట్ర ప్రభుత్వం బ్లాక్ మార్కెట్ చేసి రైతులకు అందజేయకుండా దళారులకు అందజేస్తు న్నారని తక్షణమే రైతులకు అందుబాటులో తీసుకురావాలని డిమాండ్ చేశారు.జిల్లాలోని సమస్యలు అన్ని మండల కేంద్రాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయా లని అన్నారు , ఇప్పటికి కూడా జిల్లా కేంద్రమైనటువంటి భువనగిరి లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేదు కనీసం కాంగ్రెస్ నాయకులు జ్ఞానోదయం తెచ్చుకుని వెంటనే భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు నుండి గొలుసుకట్టు విధానం ద్వారా ఆలేరుకు నీరు అందించాలని, బస్వాపురం ప్రాజెక్టు భూనిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం అందించాలని, యాదాద్రి భువనగిరి జిల్లాలోని లో లెవెల్ బ్రిడ్జిలను హై లెవెల్ బ్రిడ్జిలుగా నిర్మించాలని, మూసి ప్రక్షాళన చేపట్టాలని, పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు కాలువ పనులు వెంటనే పూర్తి చేసి జిల్లాని సస్యశామలం చేయాలని కోరారు. పెండింగ్ లో ఉన్న రైతు భరోసా వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన సదుపాయాలు కల్పించాలని, యాదాద్రి భువనగిరి జిల్లాలో స్థానికంగా ఉన్న కంపెనీలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మదర్ డైరీలోని రైతు సమస్యలను వెంటనే పరిష్కరించి వారి బిల్లులు విడుదల చేయాలని, హైదరాబాదు నుండి వరంగల్ కు వెళ్లే ప్రతి బస్సు భువనగిరిలో మరియు ఆలేరులో తప్పనిసరిగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలి అని, డిమాండ్ చేశారు.మాజీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ గారు , మాట్లాడుతూ సమస్యలపై ప్రతి మండల కేంద్రంలో కార్యక్రమాలు చేసి కొన్ని సాధించుకున్నాం, అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి,వట్టిపలి శ్రీనాస్ గౌడ్, పొత్తంశెట్టి రవీందర్, సీనియర్ నాయకులు చందుపట్ల వెంకటేశ్వర రావు, వేముల అశోక్,పడమటి జగన్ మోహన్ రెడ్డి,తరుణ్ రెడ్డి, నర్లనర్సింగ్ రావు, యెన్నం శివకుమార్ రచ్చ శ్రీనివాస్ గూడూరు గోపాల్ రెడ్డి సుర్వి శ్రీనివాస్,,జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, గూడూరు నారోత్తం రెడ్డి,పట్నం శ్రీను, వేముల నరేష్, కొప్పుల యాదిరెడ్డి,కాదురీ అచ్చయ్య, చందా మహేందర్ గుప్తా, వైజయంతి, లక్ష్మీనారాయణ, మల్లారెడ్డి,కమిటీ కరి కృష్ణ, మెడికోటేష్, ఆకుతోట రామకృష్ణ, మంగు నర్సింహ్మా రావు,రాజేందర్ రెడ్డి, బుగ్గ దేవేందర్, పట్నం కపిల్,మాధురి చంద్ర, నరేష్ నాయక్, రత్నపురం బలరాం, సురేష్ రెడ్డి, కుమారస్వామి,మహేశ్వరి, సుదర్శన్, కాశినాథ్, శ్రీధర్ రెడ్డి,మేకల రమేష్ ,నంద గాంగేశ్ ,వినోద్ , శ్రీనివాస్,రవీందర్, కుమార్ స్వామి, మణికంత, ఉడుత భాస్కర్, బట్టు క్రాంతి, వివిధ మండల లోని ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఏజన్సీ వాసుల సమస్యలు పట్టని ప్రభుత్వం

## అండర్ రైల్వే బిడ్జీతో అవస్థలు - గిరిజన సంఘం

**కారేపల్లి, అగస్టు01(జనంసాక్షి):**
ఏజన్సీలో ప్రజల సమస్యలు ప్రభుత్వాలకు పట్టటం లేదని, లింక్ రహదారులు, రైల్వే అండర్‌బ్రిడ్జీలు గిరిజనులను అవస్థల పాలు చేస్తున్నాయని తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్‌నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో జైత్రాంతండా సమీపంలో దక్షిణ మధ్య రైల్వే నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జీ వర్షంతో నీటి నిండి రాకపోకలు నిలిచిపోయాయి. ఆ బ్రిడ్జీని గిరిజన సంఘం నాయకులు పరిశీలించారు. ఈసందర్బంగా అజ్మీర శోభన్ నాయక్ మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది వేతన ఖర్చు తగ్గించుకునే పేరుతో రైల్వే గేట్లను తొలగించి జైత్రాంతండా, మొట్లగూడెం, గాదెపాడు వద్ద అండర్ రైల్వే బ్రిడ్జీలను నిర్మించిందన్నారు. ఆ అండర్ బ్రిడ్జీ లు వర్షాకాలంలో చెరువులను తలపిస్తూ బ్రిడ్జీల గుండా రాక పోకలు నిలిచిపోతున్నా యన్నారు. పంట చేలకు అరకలు వేళ్లాలన్నా, విద్యార్థులు పాఠశాలకు, వైద్యం కోసం వాహనాల ద్వారా అండర్ బ్రిడ్జీల నుండి వెళ్ళాల్సి రావటంతో ఆ బ్రిడ్జీలు నీళ్లతో నిండి చేలకు వెళ్ళలేకపోతున్నారని తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే, అండర్ బ్రిడ్జీల నుండి నీటిని తొలగించాల్సి ఉండగా ఆ పనులు చేయక పోవటంతో ఈ ప్రాంత ప్రజలు అవస్థలు పాలవుతున్నారన్నారు. గిరిజన ప్రాంతాలలో రహదారులు గుంతల మయంగా మారి వాహనాలు తిరగలేని పరిస్థితి ఉంది. చీమలపాడు – టేకులపల్లి రహదారి గుండా నిత్యం ఈ ప్రాంత ప్రజలు ప్రయణిస్తుంటారని ఆ రహదారి గుంతలు పడటంతో వాహనాలు వాటిలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజన్సీలో నెల కొన్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరగక ముందే అండర్ బ్రిడ్జీలలో ఎప్పటికప్పుడు నీటిని తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ధరావత్ వినోద్‌కుమార్, కోరం అప్పారావు, బానోత్ వెంకటేష్, భూక్య దళ్‌సింగ్, రమేష్, హిరాలాల్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టు కార్మికుల నూతన కార్యవర్గం ఎన్నిక



**బూర్గంపహాడ్ సెప్టెంబరు 01 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీఎన్ టీయూసీ గుర్తింపు సంఘానికి అనుబంధంగా పనిచేస్తున్న ఐటీసీ పీఎస్పీడీ కాంట్రాక్టు కార్మిక సంఘం ఏ/28 నూతన కార్యవర్గాన్ని సోమవారం ప్రకటించింది. కార్మిక సంఘం నూతన అధ్యక్షునిగా ఎ. నరేంద్ర, ప్రధాన కార్యదర్శిగా కొల్లు శ్రీనివాస్ తో పాటు 19 మంది సభ్యులతో కూడిన ఈ కమిటీని టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, గుర్తింపు సంఘం అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శి గాదె రామకోటిరెడ్డి, గుర్తింపు సంఘ కార్యవర్గ సభ్యుల సమక్షంలో ఎన్నుకోగా కమిటీ పత్రాన్ని ఐటీసీ యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై పోరాడతామని, మంచి వేతన ఒప్పందం కోసం తమ మద్దతు ఉంటుందని తెలిపారు. గుర్తింపు సంఘం బాధ్యులు సైతం పర్మినెంట్ కార్మికులతో పాటు కాంట్రాక్టు కార్మికులకు కూడా మంచి వేతన ఒప్పందం అందించే బాధ్యత తమపై ఉందని, కార్మికుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా మంచి వేతన ఒప్పందం చేస్తామని తెలిపారు.

**ఇండిపెండెంట్ యూనియన్ ఎన్నిక...**
ఐటీసీ పీఎస్ పీడీ నవోదయ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఇండిపెండెంట్) నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. యూనియన్ అధ్యక్షునిగా నిరంజన్ సతీష్, ప్రధాన కార్యదర్శి బూసిరెడ్డి రామకోటిరెడ్డి, ఉపాధ్యక్షులుగా తాళ్లూరి రాము, కోటా సీతారాములు, వెంకన్న, వెంకట రామనర్సయ్య, సహాయ కార్యదర్శులు మేకల సాగర్ కుమార్, రామకృష్ణ, ఈశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా తులసీరామ్, అబీద్ పాషా, రమేష్, కుర్షిద్, పబ్లిసిటీ కార్యదర్శులుగా రామారావు, రవి, రంజిత్, శ్రీనివాసరావు, వెంకన్న, ప్రదీప్, కార్తీక్, మల్లికార్జునరావు, సతీష్, కార్యదర్శిగా రామకృష్ణ, కోశాధికారిగా శేషగిరిరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# కార్మిక చట్టాలను తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు

## ఆర్ కోటరాజు.. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**తుంగతుర్తి సెప్టెంబరు 1 (జనంసాక్షి)**
కేంద్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని పైగా కార్మిక చట్టాలను ఉల్లంఘించేందుకు కుట్రలు పన్నుతు న్నారని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటరాజు అన్నారు. సోమవారం తుంగతుర్తి మండల కేంద్రంలో నిర్వహించిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మూడవ సభలో ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికులు ఎంతో కష్టపడి తెచ్చుకున్న కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం ఆ చట్టాలను మట్టుపెట్టే ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. సెస్ ద్వారా వచ్చిన వేల కోట్ల రూపాయలను పక్కదారి పట్టిస్తుందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేస్తూ దుర్మార్గమైన చర్యకు పాల్పడు తుందన్నారు. నూతన ఆర్థిక విధానాల తర్వాత కార్మికులకు పని దొరకడం కష్టమైందన్నారు. కేంద్రం అభివృద్ధి పేరుతో దేశ సంపదను పెట్టుబడిదారులకు దోచిపెడుతుందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు అడ్డాలలో మౌలిక వసతులు కల్పించి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి, పిల్లల చదువులకు రాయితీ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం రాంబాబు. నెమ్మది వెంకటేశ్వర్లు. చెరుకు లక్ష్మి. బుర్ర శ్రీనివాస్. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనంతుల మల్లయ్య. ఎలుక సోమయ్య. రమేషు. శేఖర్. మల్లయ్య మన్సూర్ అలీ తదితరులు పాల్గొన్నారు.






## అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే

# ఉపేక్షించే ప్రసక్తే లేదు..

## ఎస్సై కే రాజీవ్ రెడ్డి

**కనగల్, సెప్టెంబర్ 1(జనంసాక్షి):**
మండల పరిధిలోని పరిసర ప్రాంతాలలో అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని స్థానిక ఎస్సై కే రాజీవ్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పగిడిమర్రి వాగు నుంచి అక్రమంగా జెసిబిల ద్వారా ఇసుకను ఎత్తి అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారని వారిని చాకచక్యంగా పట్టుకొని జెసిబి డ్రైవర్లతోపాటు యాజమాన్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలియజేశారు. ప్రభుత్వం గుర్తించిన ఇసుక రీచీల వద్దనే ఆన్లైన్ సమాచారం మేరకే ఇసుకను ఎత్తాలని తెలిపారు. ఒకవేళ సమాచారం లేకుండా ఇసుకను ఇష్టా రీతికంగా అధిక రేట్లకు అమ్ముకొని లబ్ధి పొందాలను కుంటున్న టాక్టర్ యజమానులను ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లకు ఆన్లైన్ ద్వారా సరఫరా చేయాలనుకున్న ఇసుకను ఆన్లైన్ పేమెంట్ మేరకే లబ్ధిదారులకు అందజేయాలని అంతకుమించి అధికముగా వసూలు చేసినట్లయితే లబ్ధిదారుల సమాచారం మేరకు ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేయడమే కాకుండా టక్టర్ R.C. నీ రద్దు చేయమని ఉన్నత అధికారులకు సిఫారసు చేస్తామని తెలిపారు.

# గండూరి ప్రీతమ్ జోనా జ్ఞాపకాలు మరువలేనివి



సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):
మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గండూరి ప్రవల్లిక ప్రకాష్ ప్రథమ కుమారుడు గండూరి ప్రీతమ్ జోనా జ్ఞాపకాలు మరువలేనివని సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జీజెఎం ప్రభుత్వ పాఠశాలలో గండూరి ప్రీతమ్ జోనా 5వ వర్ధంతి సందర్భంగా రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు చక్రహరి నాగరాజు, నాయకులు మోత్కూరి సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గండూరి ప్రీతమ్ జోనా వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. గండూరి ప్రీతమ్ జోనా జ్ఞాపకాలు మన అందరి మనసులో ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కృష్ణ, ఏలుగూరి రామ్మూర్తి, షాబుద్దీన్, అరవింద్, ఉపేందర్, సాయి, రాజేష్, మహేష్, కార్తీక్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### పెన్షన్ భిక్ష కాదు.. ఉద్యోగుల హక్కు..

# ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాసేవకులు

### పెన్షన్ విద్రోహ దినం నేపథ్యంలో.. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల నిరసన



**దేవరకొండ సెప్టెంబర్ 01(జనంసాక్షి)** మూడున్నర దశాబ్దాల పాటు ప్రజాసేవ చేసే ఉద్యోగులకు, పదవీ విరమణ అనంతరం వృద్ధాప్యంలో వారికందించే పెన్షన్ భిక్ష కాదని, అది ఉద్యోగుల హక్కు అని దేవరకొండ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళి అన్నారు. ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న నిర్వహించిన పెన్షన్ విద్రోహ దినం కార్యక్రమాన్ని సోమవారం రిటైర్డ్ ఉద్యోగుల భవనం ఆవరణలో నిర్వహించారు.ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమించే ప్రభుత్వోద్యోగులను కూడా వారితో సమానంగా చూసేలా ప్రభుత్వాలు పట్టించుకోవాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేది ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమేనని గుర్తు చేశారు. రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల న్యాయమైన అన్ని డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరు లింగయ్య, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, కార్యనిర్వాహక కార్యదర్శి మహ్మద్ యూసఫ్ షరీఫ్, కార్యవర్గ సభ్యులు జంపాల యాదగిరి, మోటమర్రి పురుషోత్తం, ముసిని వీరయ్య, అసం పాండరయ్య, కాశిమల్ల చెన్నయ్య,సభ్యులు అప్పం వీరయ్య,పెద్దులు, లక్ష్మయ్య, తాడురూ సత్యం, మౌలానా, బాలరాములు, ప్రభాకర్ తదితరులు పాలుగోన్నారు.




## గాంధీజీ ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం

### చండూరు తహసీల్దార్ కె.చంద్రశేఖర్

**చండూరు, సెప్టెంబర్ 1 ( జనంసాక్షి ) :** గాంధీజీ ఫౌండేషన్ సేవలు అందరికీ ఆదర్శనీయమని చండూరు తహసీల్దార్ కె. చంద్రశేఖర్ అన్నారు. కాగా రెండు సంవత్సరముల కాలం ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం సోమవారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 21 వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఎవరికి సహాయం చేయాలనే ఒక స్పష్టతతో 30 మంది సరియైన పేదలను ఎంపిక చేసుకొని వారికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం అభినందనీయమని తెలిపారు. గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ తమ ఫౌండేషన్ 21 నెలలుగా 6,00,000 రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను, వేసవి కాలంలో చలివేంద్రాలను, చనిపోయిన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని చేస్తూ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న గౌడ్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ పులిపాటి రాధిక, శ్రీజన్, కందుల కృష్ణయ్య, ఋషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## కాలేశ్వరంపై సిబిఐ విచారణకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ అద్వర్యంలో బైక్ ర్యాలీ



**దేవరకొండ, సెప్టెంబర్ 1 (జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన కుట్ర చేస్తున్నది అని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణులు కాలేశ్వరం పై సిబిఐ విచారణకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీతో నిరసన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు.ప్రాజెక్టును శాశ్వతంగా మూసివేసి గోదావరి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రల అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలు చేసినా కాళేశ్వరంను కాపాడుకుంటామని తెలిపారు.కాంగ్రెస్, బీజేపీ కలిసి కాళేశ్వరంను శాశ్వతంగా మూసేసే ప్రయత్నం చేస్తున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రేపు జరిగే నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చెయ్యండి : ఎస్ఎఫ్ఐ

### హలో విద్యార్థి -చలో నల్గొండ

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం పట్టణ కేంద్రంలో నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ విద్యార్థుల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8,150 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని, స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ సరైన సమయానికి రాక విద్యార్థులు పై చదువులు చదవలేక మధ్యలోనే విద్యను ఆపేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్య పట్ల సమీక్ష నిర్వహించి.విద్యారంగానికి మంత్రిని కేటాయించాలని అన్నారు. అదేవిధంగా నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నక్క గణేష్,రామావత్ రాజేష్, రోహిత్,అఖిల్, రామలింగం,అనిల్,శివరాం,పి.మునేష్,ప్రశాంత్, శివ,తిరుమలేష్, మహేందర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పై చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలి

### పంతాలు కాదు ప్రజల పక్షాన నిలవాలి

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి



**భువనగిరి సెప్టెంబర్1 (జనంసాక్షి)** కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని రూ. లక్ష కోట్లు గంగలో పోశారని , ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారంబిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ని కాళేశ్వరం జలాలతో తెలంగాణ తల్లికి జలాభిషేకం చేసి అనంతరం కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన, కేసీఆర్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా జిల్లా కార్యాలయం నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ తో జిల్లా కేంద్రంలో ని తిరుగుతూ నిరసన తెలిపారు. అనంతరం ప్రిన్స్ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను తగులబెట్టి నిరసన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి గారు, మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్ పైళ్ళ శేఖర్ రెడ్డి గారు, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు మరియు బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు

### ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన యూరియాను సరఫరా చేయాలి : కర్ణం నరసయ్య



**నేరేడుచర్ల (జనంసాక్షి) :** యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని బిఆర్ఎస్ నాయకులు, బక్కయ్య గూడెం మాజీ ఉప సర్పంచ్ కర్ణం నర్సయ్య ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల మండల పరిధిలోని పిఏసిఎస్ సొసైటీలో యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారని అన్నారు. లైన్లో ఉన్న రైతులకు కావలసిన ఏరియా అందించకుండా మొక్కుబడిగా ఇస్తూ చేతులు,దులుపుకుంటున్నారని, వ్యవసాయ అధికారులు యూరియా పై అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని. మొదటి నుండి ఇబ్బందులు వస్తాయని తెలిసి కూడా ప్రభుత్వం సరైన దిశా నిర్దేశం చేయకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకొని యుద్ధ ప్రాతిపదికన యూరియా ను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.లేనిపక్షంలో రైతుల ఉసురు తగులుతుందని ప్రభుత్వానికి హెచ్చరించారు.

## మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 01 (జనంసాక్షి)** మాదిగ ఉద్యోగుల సమాఖ్య మిర్యాలగూడ డివిజన్ ఆధ్వర్యంలో అవంతిపురం మార్కెట్ యార్డులో ఆదివారం నాడు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా పదోన్నతి పొందిన డిజిటల్ ప్రధానోపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్లకు ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారికి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాదిగ ఉద్యోగుల సమైక్య సెక్రటరీ పాల్వాయి వెంకటయ్య, రాష్ట్ర ఈసీ మెంబర్ రేగురి రాము, రాష్ట్ర సభ్యులు వంగూరి వీరయ్య , బచ్చలకూర సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల జానయ్య, డివిజన్ అధ్యక్షులు మత్తు సైదులు ప్రధాన కార్యదర్శి కత్తి అంజి కుమార్ కోశాధికారి ఈట నాగేందర్ పాల్గొన్నారు.

## నూతన మరుగుదొడ్ల నిర్మాణం

**చిలుకూరు,సెప్టెంబర్ 01(జనంసాక్షి):** మండలంలోని జానకీనగర్ గ్రామ అంగనవాడి కేంద్రంలో సోమవారం నూతన మరుగుదొడ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బట్టు అమ్మనాయక్ మాట్లాడుతూ డిస్టిక్ మానిటరింగ్ ఫండ్ నిధులు రూ, 36 వేలతో నిర్మాణాన్ని చేపడుతున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రజిత, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వసంత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు, పవన్,రాఘవేంద్ర, తదితరులు, పాల్గొన్నారు.



# గ్రామ దేవతల వద్ద కుమ్మర్లను పూజారులుగా నియమించాలి : సిలివేరు శ్రీనివాస్





**చౌటుప్పల్ సెప్టెంబర్ 1 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామాలలో గ్రామదేవతల వద్ద కుమ్మరి కులస్తులను పూజారులుగా నియమించాలని చౌటుప్పల్ మండల కుమ్మరి సంఘం కన్వీనర్ సిలివేరు శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఉన్న తంగడపల్లి గ్రామంలో నూతన గ్రామ కమిటీని మండల కో కన్వీనర్ తాడూరి వెంకటేష్, తీగుళ్ల నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా సిలువేరు వెంకటేశం(బిగ్ బజార్) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ... కుమ్మరి సంఘం అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. తన ఎంపికకు సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా సిలువేరు శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా సిలువేరు ముత్యాలు, చంద్రకాంత్, గౌరవ అధ్యక్షులుగా సిలువేరు కృష్ణ, సలహాదారులుగా సిలువేరు నరసింహ, ఊషయ్య, శంకరయ్య, కోశాధికారిగా సిలువేరు ముత్యాలు, కార్యవర్గ సభ్యులుగా సిలువేరు నరసింహ, గాలయ్య, నగేష్, సత్తయ్య, వినయ్ కుమార్, ముత్యాలు, సిలువేరు వీరయ్య, సత్తయ్య, సత్యనారాయణ, నీలిగొండ యాదయ్య, లింగస్వామి, బొడ్డుపల్లి రాజు, మల్లేష్ తదితరులు ఉన్నారు. నూతన కమిటీ ఏర్పాటు చేసిన సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ.... కుమ్మరి వృత్తి పని పాటుదారులకు ఉచితంగా మట్టిని అందించాలని కోరారు. 57 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పింఛన్లు అందించాలని అన్నారు. కుమ్మర్లు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుమ్మరి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎం కే ఆర్ లో ఘనంగా ఓరియంటేషన్ డే వేడుకలు

**దేవరకొండ, సెప్టెంబర్ 1 (జనం సాక్షి)**
దేవరకొండ పట్టణంలోని ఎం.కే.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో సోమవారం ఓరియంటేషన్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవి కళాశాలలో ఉన్న సదుపాయాల గురించి వివరించారు, ముఖ్యంగా ఎన్సిసి,ఎన్ఎస్ఎస్, 14 వేల పుస్తకాలతో ఉన్న లైబ్రరీ, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఈ ఎల్ ఎల్ ల్యాబ్ లో ఉన్న 150 కు పైగా కంప్యూటర్లు, వీటితోపాటు 15 ఎకరాల ఆట స్థలము, అధునాతనమైన సైన్స్ ల్యాబ్ సదుపాయాలతో పాటు ఉత్తమ అర్హతలు కలిగిన 19 అధ్యాపకులు, 8 మంది అధ్యాపాకేతరులు, ఉన్నారని వివరించారు. అన్ని సదుపాయాలను వినియోగించుకొని విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉపాధ్యాయులకు,తల్లిదండ్రులకు,సమాజానికి, మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలాని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా నెమ్మికల్ పల్లె దావాఖానకు రిఫ్రిజిరేటర్ బహూకరణ

**ఆత్మకూర్ ఎస్ సెప్టెంబర్ 1 (జనంసాక్షి):**
మండలంలోని నెమ్మికల్‌లో గలపల్లె దవాఖాన కు రిఫ్రిజిరేటర్ ను బహుకరించారు. తమ కూతురు నీరజ పుట్టినరోజు సందర్భంగా నెమ్మికల్ గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్, అడ్వకేట్ దండా వెంకటరెడ్డి –నళిని దంపతులు పల్లెదావాఖానకు రిఫ్రిజిరేటర్ ను బహూకరించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి డాక్టర్ మౌనిక మాట్లాడుతూ అడగగానే దావాఖానకు రిఫ్రిజిరేటర్ బహుకరించిన వెంకటరెడ్డి దంపతులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల వైద్యాధికారి మౌనిక, స్థానిక ఏఎన్ ఎమ్ పూలమ్మ, రెండవ ఏ ఎన్ ఎమ్ భవాని, ఆశా కార్యకర్తలు మహాలక్ష్మి, సంధ్య, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.





## పోచంపల్లి నేత బజార్ సమస్యను పరిష్కరించండి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 1 (జనంసాక్షి):**
భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో సోమవారం రోజున రాష్ట్ర, జిల్లా చేనేత నాయకులు జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావును కలిసి పోచంపల్లి నేత బజార్ సమస్యపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు సూచనల మేరకు నేత బజార్ సమస్యపై పూర్తి వివరాలతో కూడిన ఉత్తరాన్ని అదనపు కలెక్టర్‌కి అందజేసి నట్లు నాయకులు తెలిపారు. సమస్యపై స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ భాస్కరరావు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి త్వరితగతిన పరిష్కారం కోసం సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ అధ్యక్షులు శ్రీ పాశం భాస్కర్, రాష్ట్ర చేనేత నాయకులు ఎన్నం శివకుమార్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు రచ్చ శ్రీనివాస్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు గంజి బసవలింగం, నాయకులు ఏల భిక్షపతి, బీజేపీ టౌన్ అధ్యక్షులు రత్నపురం బలరాం, సురివి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా కెవిఎస్ హరీష్ బాబు

హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు దేవరకొండ కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా కెవిఎస్ హరీష్ బాబు సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పనిచేసిన పి రవీందర్ నిర్మల్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాతంగి వీరబాబు, ఉద్యోగులు కె వి ఎస్ హరీష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు.

జనంసాక్షి @ దేవరకొండ

# రాజ్యాంగబద్ధతకు కల్పించేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుంది

### కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం లో పాత్రికేయుల సమావేశం నిర్వహించిన జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి



**భువనగిరి, సెప్టెంబర్ 1 (జనంసాక్షి)**
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, టిపిసిసి కార్యదర్శులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఈవి శ్రీనివాస్, పోత్నక్ ప్రమోద్ కుమార్,జిల్లా కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం లో అసెంబ్లీలో 42% బిసి బిల్లు ఆమోదం చారిత్రాత్మకమైనదని, బిసి రిజర్వేషన్లపై టిఆర్ఎస్ బిజెపి పార్టీలు గల్లీలో జై ఢిల్లీలో నై,బీసీ బిల్లుతో తెలంగాణ దేశంలోనే రోల్ మోడల్ గా నిలిచిందని,. డిక్లరేషన్ ఒకటే కాదు... డెడికేషన్ ఉండాలిని, కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లు కల్పించడం విప్లవాత్మకమైన ముందడుగు, తెలంగాణలోనే మొదటిసారిగా కుల గణన చేపట్టి దేశానికి ఆదర్శంగా నిలిచిందిని రాజ్యాంగబద్ధతకు కల్పించేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని, కెసిఆర్ బీసీల వ్యతిరేకి, బిజెపి పార్టీ ముస్లింల పేరుతో సాకుతో బీసీ బిల్లుబిల్లు వ్యతిరేకిస్తుంది. 42 శాతం బీసీ బిల్లు ఆమోదంతో రాష్ట్రవ్యాప్తంగా బీసీ లంతా సంబరాలు జరుపుకుంటున్నారు. రాహుల్ గాంధీ పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్లపై చేసిన పోరాటం అమోఘం, రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బీసీల హామీని నిలబెట్టుకున్నారు. కెసిఆర్ స్థానిక సంస్థల్లో బీసీలకు మరణ శాసనం రాశారు. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయ సూత్రాలకు కట్టుబడి ఉంది. బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ బిల్ ఆమోదానికి కృషి అభినందనీయం, బిల్ ఆమోదంతో జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్దా కాంగ్రెస్ పార్టీ బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, రాష్ట్ర సేవా దళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, మార్కెట్ చైర్మన్ రేఖ బాబురావు,జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, సేవాదళ్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మంగ ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ సల్లావుద్దీన్, మార్కెట్ డైరెక్టర్ చిన్నం శ్రీనివాస్, సేవాదళ్ అధ్యక్షులు డాకూరి ప్రకాష్, ఎంపిటిసి మోహన్ బాబు, ఎలగండ్ల సుధాకర్, గుమ్మడిరమేష్, సిరికొండశివకుమార్, జిల్లా కార్యదర్శి నుంచు నాగయ్య, మైనార్టీ సెల్ నాయకులు ఎండి తయర్, బట్టు సందీప్, ఆదర్శ సంఘం అధ్యక్షులుములుగు లక్ష్మయ్య,కాంగ్రెస్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్, ధర్మశాల చైర్మన్ మంచుకంటి కృష్ణమూర్తి, నల్ల మాస రవి, బ్లాక్ అధ్యక్షులు బత్తిని జితేందర్, జిల్లా కార్యదర్శి సోమ రవీందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఏడుమాకుల మహేష్, తుక్క పురం ఎన్ఎస్ఐ నాయకులు చందు, సర్పంచులు మాజీ చైర్మన్లు కార్యకర్తలనునాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు షేర్ ఖాన్ ను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి

**భువనగిరి రూరల్, సెప్టెంబర్ 1(జనంసాక్షి)**
భువనగిరి మండలం లోని నాగిరెడ్డి పల్లిగ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు %ాఖ% షేర్ ఖాన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో చేయి విరిగినందున భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి వారి ఇంటికి వచ్చి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ మండల నాయకులు జక్క రాఘవేందర్ రెడ్డి,భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు చందుపట్ల సింగిల్ విండో మాజీ చైర్మన్ భల్గూరి మధుసూదన్ రెడ్డి నాయకులు సాబన్నార్ వెంకటేష్, పడాల వెంకటేశ్వర్లు బోడపట్ల కృష్ణారెడ్డి గ్రామశాఖ అధ్యక్షుడు చుక్క పద్మయ్య, చింతల దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

